ప్రజాశక్తి

Vol. 2, no. 64

(Mar. 9, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 64

(Mar. 9, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 9—3—47 ఆదివారం [సంచిక 94

కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ మార్చి 11 న

మదరాసు, మార్చి 8

కాంగ్రెస్ అధ్యక్షుడు మదరాసు 10 ... 11 వ తేదీ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరుగుతుంది. ఆరోజే ప్రకాశంగారి... తీర్మానం గూర్చి కృపలానీ సభలో ... యిస్తారు.

ఇబ్బందులు తీర్చాలనడం దౌర్జన్యం చేయడంకాదు

భూస్వామి మజ్తా తగ్గిస్తూ బిల్లు చేయండి

ప్రజా రక్షణ బిల్లుపై కౌన్సిల్‌లో చర్చ

మద్రాను, మార్చి 8

మద్రాసు అసెంబ్లీలో అంగీకరింపబడిన మద్రాసు ప్రజారక్షణ చట్టాన్ని నేడు ప్రధాని కౌన్సిలులో ఆమోదానికి తెచ్చారు. రావుసూర్యనారాయణరావుగారు బిల్లును తీవ్రంగా ఖండిస్తూ ఇలా చెప్పారు:

"రెండువర్గలవారితోనూ ఏర్పడ్డజాయంట్ సెలక్టుకమిటీని ఏర్పరచివుంటే చర్చంతో ...

లోనూ ప్రధాని చెప్పినవిషయాలు చూస్తే, అవి సాధారణ న్యాయచట్టాలకు లొంగనివిగా కనబడడంలేదు. ఇటువంటి చట్టాలూ, ఆర్డినెన్సులూ ప్రవేశపెట్టిన ఇతర రాష్ట్రాలలో వున్న పరిస్థితులు మన రాష్ట్రంలో లేవు. సమాజానికి అపకారం కలిగించే పనులు జరుగుతున్నాయని ప్రధాని చెప్పారు. తమకున్న కష్టాలను బోగొట్టమనడం సమాజానికి ...

మంత్రివర్గ సంక్షోభం మదరాసుకు

కాంగ్రెస్ అధ్యక్షుని రాక

న్యూఢిల్లి, మార్చి 7

మదరాసు మంత్రివర్గ సంక్షోభాన్ని విచారించి నిర్ణయ మివ్వడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మదరాసుకు మార్చి 11 న వస్తున్నారు. ఆయన కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ సమావేశం జరిపి అధికసంఖ్యాకుల అభిప్రాయ ప్రకారం నిర్ణయమిస్తారని తెలుస్తున్నది.

ఇప్పటి మంత్రివర్గం పోయేది ఖాయమని తెలుస్తున్నది. కృపలానీగారే అంతిమనిర్ణయం చేయడానికి కాంగ్రెసు వర్కింగు కమిటీ అధికార మిచ్చినట్లు తెలుస్తున్నది.

పంజాబు ఘాతకలహావ్యాప్తి

సామరస్యానికి ప్రయత్నాలు

చాల దారుణ సంఘటనలు

అమృతసర్, మార్చి 7

ఈ సిక్కుల పుణ్యక్షేత్రంలో మును పెన్నడూ లేనంత దారుణంగా మతకలహాలు వ్యాపించాయి. బుధవారం మధ్యాహ్నం మొదలు ఈ రోజు మధ్యాహ్నంవరకు 40 మంది చనిపోయారు. 120 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

బజారులకు బజారులే నాశనమయ్యాయి నిప్పంటించడం, దోపిడీలు వీని మూలంగా రెండుకోట్ల రూపాయలకుపైగా ... నష్టం జరిగింది. ... మయ్యాయి. పట్టణగలే దోపిడీ... తున్నవి. కాత్రా జైమాల్‌సింగ్ ... వ్యాపార కేంద్రంలో మంటలు ... ప్రజలు రక్షణకై పరుగెత్తుతున్నారు.

కత్తులు కటార్లేకాక తుపాకులు ... వాళ్లో ఉపయోగించారు. ... ఏండా కాందిశీకులు చేరారు. ... దారుణ సంఘటనలు జరిగాయి. ... చాలపార్లు కాల్చారు. ఈ కాల్పులలో ... మెడికల్ కాలేజీ విద్యార్థి చనిపోయింది.

పక్కనున్న గ్రామాలనుండి ... చేయడానికి రౌడీలు వస్తున్నారు. ... పోలీసులు అరెస్టుచేశారు.

పాతకాలం పోయింది; కొత్త ఎత్తులతో పెత్తనంచేయాలి

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ కుటిలనీతి

కామన్సు సభలో భారత సమస్య చర్చ

లండన్, మార్చి 6

కామన్సుసభలో భారతసమస్యపై రెండు రోజుల చర్చ నేటితో ముగిసింది. అట్లీ ఫిబ్రవరి 20 న చేసిన ప్రకటనను పార్లమెంటు ఆమోదిస్తున్నది అన్న తీర్మానాన్ని సర్. స్టాఫర్డుక్రిప్సు ప్రతిపాదించారు. ప్రభుత్వపక్షంగా అలెగ్జాండర్, అట్లీ మొదలైనవారు మాట్లాడారు:

... లకు భయపడి, రాయబారాలకు దిగామని స్పష్టంగా ప్రకటించారు.

చర్చకు సమాధానమిస్తూ ... ప్రధాని అట్లీ యిలా ఉపన్యసించారు. ... గత చర్చ వివరాలన్నీ మొన్న, నిన్న ... లలో ప్రకటించాము.)

"భారతదేశ పరిస్థితులను సమగ్రంగా ...

...జ్యాంగ నిర్మాణసభకు

సంస్థాన ప్రజాప్రతినిధులు వెళ్లాలి

జయప్రకాశ్ నారాయణ ప్రకటన

పాట్నా, మార్చి 6

రాజ్యాంగసభ యొక్క సంస్థానాల ఉప సమితివారికి సంస్థానాధీశుల రాయబార సమితికి జరిగిన అంగీకారాన్ని గురించి సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"వారు నిర్ధారించుకొన్న వ మా చా వం ... కాపవసభలు, లేని ... రాజ్యాంగసభకు సంస్థానాల ప్రతినిధులలో సగంమందిని ... నిర్ణయం జరిగింది—...) సంస్థానప్రజా మండలి నిర్ణయా ... కాంగ్రెసు నిర్ణయాలకు ... రాజ్యాంగ సభకు సంస్థానాల ప్రతినిధులంతా ప్రజలచే ఎన్నుకోబడి వార్తియుండాలని రెండుసంస్థల ... ఎన్నోమార్లుచెప్పాయి. రాజ్యాంగసభ ... సంస్థానాధీశులకు వారి ... స్థానం ఏర్పడదు.

... సంస్థానాలలోవున్న శాసనసభ ... ప్రజలచేత ఎన్నుకోబడకుండా ఏర్ప... అందుచేత వీటిప్రతినిధులను రాజ్యాంగ సభకు అంగీకరించడం అనేదిమరిఅసందర్భం. ... సంస్థానాలలో (కాశ్మీర్) ప్రజాసంస్థలు ... బహిష్కరించాయి.

"గ్వాలియరులో జరగబోయే సంస్థాన శాసనసభ ప్రజాప్రతినిధులనే రాజ్యాంగ సభకు పంపాలని కోరుతూ, పైఅంగీకారాన్ని ... కోరుతున్నాము."

"మహత్తరమైన వర్గసంస్థలు కార్మిక కర్షకుల నిర్మాణయుతమైన బలం మాత్రమే సమాజంలో మార్పులు తేగలవు. ఈబలాన్ని నిర్మాణయుతం చేసేపని సోషలిస్టుపార్టీ ఎత్తు కొంది. ఆ పనినిచేస్తూ మేము కాంగ్రెసు వాదులముగా వుండగలమో, లేదో నిర్ణయించే బాధ్యత కాంగ్రెసుది."

రాజమండ్రి ప్రెస్సులలో లాకౌట్

సెలవుల సమస్యపై యజమానుల దుండగం

రాజమండ్రి, మార్చి 7

నేటి వుదయంమంది రాజమండ్రిలోని ముద్రణాలయాలన్నీ యజమానులు మూసి వేశారు. సెలవులు, జీతాల సమస్యలపై కార్మికులు నెలంతరబడి యజమానులకు, ప్రభుత్వానికి తెలుపుతూ ఆందోళన చేస్తూ న్నారు. యజమానులు కార్మికులను మార్చి 1 వ తేదినుండి వేతనాలు అంగీకరించాలనే దృష్టితో వేరు లాకౌట్ చేసి 140 మంది కార్మికులను వీధులలోకి నెట్టారు.

అవంతి ప్రెస్, సత్యానంద ప్రెస్, సత్య వతి ప్రెస్ యజమానులు కార్మికుల కోరిక లను అంగీకరించారు.

మిత్రులు కాలేక శత్రువులు కావద్దు

బీహార్ ప్రజలకు గాంధీజీవిజ్ఞప్తి

పాట్నా, మార్చి 6

నేటి సాయంకాలం గాంధీజీ ప్రార్థనా నంతరం ఎవరో ఒక చీటీద్వారా హోళీ సందేశం ఇవ్వమని కోరారు. దానికి సమా ధానంగా గాంధీజీయీవిధంగాఉపన్యసించారు.

"హోళీపండుగను కానేవీలు పెంచు కొనేటందుకు ఉపయోగించకండి. ఒకనాడు హిందూ ముస్లింలు శాంతంగా మిత్రులల్లే జీవించారు. నేను మిత్రులుగా వుండలేక పోతేమానె, శత్రుత్వం చూపుకొనకండి హోళీ సందర్భంలో మరల కలహాలు రేగు తాయని ముస్లిములు భయపడుతున్నారు. నౌఖలీ, తిప్పెరాలలో హిందువులు ప్రవర్తిం చిన తావాన్నే బీహారులో ముస్లిములు వెలు వరుస్తున్నారు. అది చాల సిగ్గుచేటు. మాం వులకు భయపడవద్దనీ, భగవంతుని నమ్మం డనీ నౌఖలీ హిందువులకు చెప్పినదే, బీహారు ముస్లిములకు చెపుతున్నాను.

"హిందువులు వందేమాతరం, జైహింద్, జై భారత్ మొదలయిన నినాదాలు ముస్లిం లను భయపెడుతున్నాయి. భారత విజయం ముస్లింల అపజయంగా భావించే స్థితి వచ్చి నందుకు విచారిస్తున్నాను. యెంతోమంది ముస్లిములు, ఆలరుకు సయ్యద్ మహమ్మద్ లాంటి కాంగ్రెసువాదులు బీహారులో ముస్లిం లకు రావే లేదాయనే ఆలోచనకు వస్తు న్నారు. ఒక సోదరుని మరొక సోదరుడు ఈ విధంగా హతుల పెట్టడం దుర్భరం. ఒక పిచ్చిదనానికి ప్రతిగా మరో పిచ్చిపని చేయ దలచుకొన్నారా? ఆ పద్ధతిలో దేశంరక్తపు వెల్లువలో మునిగిపోతుంది. అదిజరగనీరాదు."

కాశ్మీర్ రాజకీయ ఖైదీల నిరశనవ్రతం

కొందరి స్థితి విషమించింది

కోర్కెలు తీరేవరకు నిరశనవ్రతం ఆపకూడదని ఖైదీలనిశ్చయం

శ్రీనగర్, మార్చి 7

శ్రీనగర్ జైలులోని రాజకీయ ఖైదీలు 61 మంది నిరశనవ్రతం చేస్తున్నారు. ఇది 8 వ రోజు. ముగ్గురు రాజకీయ ఖైదీల స్థితి విషమించినట్లు తెలుస్తున్నది.

నిన్న కాశ్మీర్ వైద్యశాఖ డైరెక్టర్ ఖైదీ లను కలుసుకున్నారు. డాక్టర్ పట్టాభి నిరశనవ్రతం మానవలసిందని నెహ్రూ, ఆజాదులు కోరుతున్నారని ఖైదీలకు ఒక తంతిని పంపారు. అధికారులతో సంప్ర దింపులు జరుపుతున్నామని తెలిపారు. ఖైదీల కోర్కెలను అంగీకరించమని కాశ్మీర్ ప్రధానికి డాక్టర్ పట్టాభి ఒకతంతి పంపారు.

నిన్నటిరోజు జైలులో రాజకీయ ఖైదీలు సమావేశమై పట్టాభిగారి తంతిని గూర్చి చర్చించారు. తమ కోర్కెలు తీరే వరకు నిరశనవ్రతం సాగించాలని వారు నిర్ణయం చేశారు.

శ్రీనగర్‌లో ఖైదీలకు సానుభూతి తెలుపుతూ హర్తాళ్ జరిగింది.

బర్మా కమ్యూనిస్టు మహాసభ

లక్షమంది పాల్గొంటున్నారు

రంగూన్, మార్చి 7

బర్మా కమ్యూనిస్టుపార్టీ వార్షిక సమా వేశం పేయు పట్టణంలో జరుగుతున్నది. లక్షమంది పార్టీసభ్యులూ, సానుభూతిపరులు సమావేశానికి వచ్చారు.

ఈ సమావేశం నిన్న ప్రారంభమయింది. మూడురోజులు జరుగుతుంది.

రాజ్యాంగ నిర్మాణసభకు జరగబోయే ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ పాల్గొనాలని నిశ్చయించింది. తమ ఎన్నికల ప్రణాళికను ఈ సమావేశానంతరం ప్రకటిస్తారు.

ఆంగ్‌సాన్ ప్రకటన

ఆంటీ ఫాసిస్టు లీగువారు తమ ఎన్నికల ప్రణాళికను ప్రకటించారు. లీగును వ్యతిరే కించే పార్టీలను బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వంచమాంగదళమని తమ పార్టీకే ప్రజలు వోటు చేయవలెనని ఆ ప్రణాళికలో ఆంగ్ సాన్ ప్రకటించారు.

ప్రజా 'భక్షణ' చట్టం

(3 వ పేటీ తరువాయి)

లపై విశ్వాసం కోల్పోయి, సామ్రాజ్య వాదులకు సంతోషకరమైన పనిచేశారు. యూరోపియన్ పెట్టుబడిదారులు, జమీం దారుల పొగడ్తలను పొందారు. రౌలట్ యాక్టును పొగిడేదుస్థితికి ప్రకాశంగారు దిగజారారు మనకర్మ!

ప్రకాశంగారిని సమర్థించడానికి ప్రజా వుద్యమాలన్నిటికీ బద్ధ విరోధులయిన కాశేశ్వరరావు వంటి కాంగ్రెసు శాసన సభ్యులు ముందుకు వచ్చి ముగింపు చర్చలో పాల్గొన్నారు. వారిలో అగ్ర గణ్యులు: , టీ తోట యజమానులకు దీర్ఘ కాలంనుంచి ప్రతినిధిగా ఉన్న మునిస్వామినాయుడు, చిత్తూరుభూస్వామి ప్లీడరు అయిన వరదాచారి, మలబారు కాశేశ్వర రావు అయిన గోవిందమీనన్, తంజా వూరు మిరాశీదారీ మిత్రుడు పేదరత్నం పిళ్ళె, రంగాగారి జోడీసంఘంగా ప్రఖ్యాతిగాంచిన దక్షిణ ఇండియా రైతుల ఫెడరేషన్ కిసాన్ కాంగ్రెసు నాయకుడైన రైతు వుద్యమాన్ని వ్యతి రేకిస్తూ వచ్చిన స్వామినాథన్‌గార్లు, దిగు మర్తి రామస్వామిలాంటి కాంగ్రెసు సభ్యులు ఈచర్చలలో వింతగాప్రవర్తిం చారు. అహింసావాదులకు ఎలాంటి శాసనాలున్నా భయంలేదని వాదించారు. వీరికి సామ్రాజ్యవాదుల ఆర్డినెన్సుల క్రింద 1930-32 ఉద్యమాలలో శ్రీమతి జానకి బాయమ్మగారిపై బందరులో పోలీసు దుండగీడులు జరిపిన అఘాయిత్యాలను జ్ఞాపకం చేస్తున్నాము ఆ దుండగాలను ఓరసించిన ఆంధ్రప్రజలే అసెంబ్లీలో రామస్వామిగారి వాదనని సెవగిందు కుంటారని మనవి చేస్తున్నాము. ప్రకాశం గారి మీద అభిమానం తమను ఎంత దూరం తీసుకుపోయిందో వెనక్కితిరిగి చూచుకోమనీ, ప్రజలకు కాపేమి సమా ధానం చెప్పగలరో ఆలోచించమనీ రామ స్వామిగారికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఆర్డి నెన్సుక్రింద కాంగ్రెసువాదులను అరెస్టు చేయడంమొన్న మొన్న నేగదా జరిగింది.

ఈ చర్చలలో కాంగ్రెసు సభ్యులు తమ కర్తవ్యాన్ని ఏమాత్రం నెరవేర్చ లేదు. నోరెత్తి ఎంత దుష్టమైన క్లాజు నైనాసరే ఎదిరించలేక పోయారు. మౌనంవహించి ఒక ఫాసిస్టు బిల్లును శాసనం కావడానికి తోడ్పడ్డారు.

లీగు వ్యతిరేకతలో అంతరార్థం

ఆర్డినెన్సు ప్రకటించినప్పటినుంచి లీగు ప్రతినిధులు మొదటిలో ప్రజారక్షణకు అది తీవ్రమైన ప్రమాదమని, ప్రస్తుత శాసనాలతో అరాచక చర్యలను సర్దుబాటు చేయవచ్చునని, ఆర్డినెన్సు అవసరమని, ప్రజా హక్కులను, పౌర స్వాతంత్ర్య హక్కులను ఆర్డినెన్సు తరువాత వచ్చిన బిల్లు నాశనం గావిస్తున్నదని ఖండిస్తూ వచ్చారు.

బిల్లు శాసనమయే రోజు వచ్చేసరికి వారి బండారమంతా బయటపడింది. నిన్నటి ముగింపు చర్చలో లీగుతరపున అంతిమ ఉపన్యాసాన్ని చేస్తూ అలీబేగ్ "బిల్లులోని 2 వ క్లాజును మేము వ్యతి రేకించలేదు. ఎందుకంటే శాంతిభద్రత లను రక్షించడానికి ప్రభుత్వం అవసర మైన అధికారాలతో సమాయత్తం కావా లని లీగు సభ్యులం నమ్ముతున్నాం." అని సత్యాన్ని కాస్తా బయటపెట్టాడు.

బిల్లులోని 2 వ క్లాజులోనే బిల్లు సారాంశమంతాఉంది. వారంటులేకుండా అరెస్టు, విచారణలేకుండా డిటెన్షన్, ఇంటర్న్‌మెంట్లు, వ్యక్తి కార్యకలాపాల గురించి పోలీసువారికి రిపోర్టులుచేస్తూ ఉండటం కొన్ని గంటలసేపు ఇండ్లలోనే నిర్బంధం, ఎక్కడికయినా ప్రయాణం చేసేముందు ప్రభుత్వం అనుమతి పొందడం ఇతర నిషేధాలు నిర్బంధాలు అన్నీ 2వ క్లాజులోనే ఇమిడివున్నాయి. ఇక 2 వ క్లాజును ఎట్టి మినహాయింపులు లేకుండా లీగుబలపరుస్తున్నట్లు లీగు ప్రతి నిధే అంగీకరించిన తరువాత, ఇన్ని రోజులనుంచి మేము బిల్లును వ్యతిరేకి స్తున్నాం: ఆర్డినెన్సు అమానుషమైంది" అంటూ లీగర్లుచేసిన ధర్మోపన్యాసాలన్నీ ప్రజల కళ్ళల్లో దుమ్ముకొట్టడానికేనా? అనిపించింది. బిల్లుకు లీగు సభ్యుల వ్యతిరేకత లీగర్లు తెచ్చిన చిన్న చిన్న నామ మాత్రమైన సవరణలుగాని తమ కాంగ్రెసు వ్యతిరేకతను వెళ్ళబుచ్చుకో టానికి వేసిన రాజకీయ ఎత్తుగాతోచింది.

ప్రజారక్షణ పేరుతో ప్రజాహక్కుల నన్నిటినీ భక్షిస్తూ నిరంకుశ అధికార పరిపాలనకు ఈ బిల్లు దోహదమిస్తున్న దనీ, హిందూ ముస్లిం ప్రజాసామాన్యాని కంతకూ ఇది పెద్దప్రమాదం అనీ నమ్మి ఉంటే లీగు ఈ వైఖరిని అవలంబించా ల్సినది కాదు.

మొదటి ప్రపంచయుద్ధానంతరం జర్మ నీలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని అభి వృద్ధి 'భీకోదయులు అణచుతూవుంటే, కమ్యూనిస్టు వ్యతిరేకతతో సోషల్ డెమా క్రటిక్‌పార్టీ ఇప్పటి కాంగ్రెస్ సభ్యుల లాగానే మౌనంవహించింది. వారి తట స్థత హిట్లర్ రాకకు దారితీసింది. హిట్లర్ వారినికూడ తీవ్రంగా అణచి వేశాడు.

అదేవిధంగా బ్రిటిష్ గవర్నరుకూ పోలీసులకు లొంగిపోయి, వారిమార్గాన్నే అనుసరించుతున్న ప్రకాశం పంతులు గారికి కాంగ్రెసు శాసనసభ్యులు సాయ పడ్డారు. దీనిఫలితం మన ప్రజలంతా అనుభవించుతారు, కమ్యూనిస్టులపైన ప్రయోగించిన పోలీసులే, యీ నిరం కుశ శాసనాన్ని కాంగ్రెస్ వారిపైకూడ వినియోగించుతారు. అసలు స్వాతం త్ర్యోద్యమాన్నే దెబ్బకొట్టడానికి సామ్రాజ్య వాదులు వినియోగించుతారు.

ప్రజాస్వామికవాదులందరి కర్తవ్యం

కాబట్టి ఇది ప్రజలదృష్టిలో ఆటవిక శాసనం, స్వాతంత్ర్యోద్యమ దృష్టిలో ఆత్మహత్యాకరమైనది. దీనిని రద్దు చేయడానికి ఆందోళన చేయడం ప్రజా స్వామికవాదులందరి కర్తవ్యం.

కాంగ్రెస్ రాజీధోరణి స్వాతంత్ర్యాన్ని తీసుకురాదు

మ్యారిల్లీ, మార్చి 6

సోషలిస్టుపార్టీసహాయకార్యదర్శి అచ్యుత పట్వర్ధన్ పత్రికా ప్రతినిధుల వద్ద మాట్లా డుతూ, తమపార్టీ ... పార్టీసమావేశంలో చేసిన నిర్ణయాల అంతరార్థాన్ని ఇలా వ్యాఖ్యా నించారు:

"కొంతకాలంగా కాంగ్రెసు రాజీద్వారా స్వాతంత్ర్యం సాధించాలనే పద్ధతిని అవ లంబిస్తూంది. చివరకు ఇది ఎక్కడికి దారి తీస్తుందో చూడండి. సంస్థానాధీశులతో రాజీకి వచ్చారు. గత ఎ. ఐ. సి. సి. లో రాష్ట్రాలకి స్వాతంత్ర్యంఅన్నారు. ఇంకా ఇంకా ఎంత వరకు వెడతారో చెప్పలేము. దీనికి ఫలితంగా ధనికవర్గంబలపడింది. కేంద్రప్రభుత్వం బల హీనమయింది. ఈ తప్పులన్నీ సరిదిద్దు కోవలసివుందని ఏర్పడ్డది.

"బ్రిటిష్ ప్రధాని కొత్త ప్రకటన వలన భారతీయ వాళ్ళతో పోరాడవలసిన అవసరం లేకుండాపోయింది. మనకింకా స్వరాజ్యం రాలేదు.

"కొత్త కాంగ్రెసు నిబంధనం ప్రకారం సంస్థానాలలో కాంగ్రెసు నిర్మాణంవుండదు. ఇటీవల పోరాటాలు సంస్థానాలలో కేంద్రీక రిస్తాయి. కాంగ్రెసుతోపాటు సోషలిస్టుపార్టీకి కూడా సంస్థానాలలో సభ్యత్వం లేకుండా చేసుకోవడమేకాదు. సంస్థానాలలోనూ, కాంగ్రెసుకు బలంలేని రాష్ట్రాలలోను మా కార్యక్రమాన్ని విస్తరింప చేసుకోవలసిన సమయం ఆసన్నమయింది.

"ముస్లిం ప్రజాసామాన్యానికి సరాసరి విజ్ఞప్తి పంపవలసిన సమయంవచ్చింది. ముస్లిం యువకులు సోషలిస్టుపార్టీలోకి వస్తే కాంగ్రెసు బలహీనపడుతుందనే కాంగ్రెసు వాది వుండరు.

"సోషలిస్టుపార్టీలో ప్రవర్ధిత కాంగ్రెసు వాదులున్నంతకాలమూ, అక్కడక్కడ ఉన్నా ... కాంగ్రెస్ ఎడ ... భారతప్రజల వాంఛను ... గుర్తించి కాంగ్రెసు బల పడింది. కాంగ్రెసు నిజంగా ప్రజాభిప్రా యాన్ని ప్రతిబింబిస్తున్నంతకాలమూ సోష లిస్టుపార్టీకి ... గల శక్తి విషయం ... కాని నేడు అధికారంలో వున్న కాంగ్రెసువాదుల ... అవన ... కాంగ్రెసు నిబంధనల ... ప్రజా ఏ ప్రాయం కాంగ్రెసుద్వారా వ్యక్తీకరించబడడం లేదు.

బర్మా ఖైదీల నిరశనవ్రతం

జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరల్ తొలగింపు

బర్మా, మార్చి 7

బర్మా జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను, ఇన్సిన్ జైలు సూపరింటెండెంటును (ఇద్దరు యూరపియన్లు) ప్రభుత్వం తాత్కాలికంగా పనినుండి తొలగించింది.

ఇన్‌సన్ జైలులో ఖైదీలపై కాల్పులు జరిగాయి. కాల్పులలో 7 గురుచనిపోయారు 20 మంది గాయపడ్డారు. ఈ కాల్పుల విష యమై విచారణ సాగుతున్నది. ఈ సం దర్భంలోనే పైఉద్యోగుల తొలగింపు జరి గింది.

బర్మా జైళ్ళలో ఖైదీలు నిరశనవ్రతం చేస్తున్నారు. పనిచేయ నిరాకరిస్తున్నారు. దేశంలోని అన్ని జైళ్ళలోను ఇదే స్థితి ఏర్పడింది. మొత్తం ఖైదీలందరిని విడుదల చేయాలని ఖైదీలయూనియన్‌తీర్మానించింది.

మాండలేలోని 1100 ఖైదీలు, మార్మేన్ లోని 700 ఖైదీలు, ముంగిన్యాలోని 600 మంది నిరశనవ్రతం చేస్తున్నారు.

రంగూన్ సెంట్రల్ జైల్‌లోని కమ్యూ నిస్టు ఖైదీలు నిరాహారవ్రతం పూనారు.

లీగు సహకారాన్ని కాంగ్రెసు కోరుతుంది

వర్కింగ్‌కమిటీ చర్చలు

మ్యారిల్లీ, మార్చి 7

బ్రిటిష్‌ప్రకటనదానిపైపార్లమెంట్‌జరిగిన చర్చలపై కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీ సమాలో చనచేసింది. రేపు ఈవిషయం ఒకతీర్మానం చేస్తారని అధికారాన్ని అప్పగిస్తామని కాల వ్యవధిని నిర్ణయించినందుకు ఆ తీర్మానం అభినందిస్తుందట.

ముస్లింలీగును రాజ్యాంగ శాసన నిర్మా ణంలో సాయపడవలసిందని కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తుందని తెలుస్తున్నది.

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24-0-0
విడిపత్రిక	0-1-0
వారపత్రిక సంవ చందా	9-0-0
వారపత్రిక	0-3-0

ఫాసిస్టు 'ప్రజాభక్షణ' శాసనం 'లా' బుక్కులో ఎక్కింది

సామ్రాజ్యవాదులకు ప్రధాని ముడుపు

కాంగ్రెస్‌వాదుల మౌనం - లీగర్ల నామమాత్ర వ్యతిరేకత

ప్రకాశం మంత్రివర్గం అధికారం లోకి వచ్చి 10 నెలలు గడిచిపోయినా. దొంగవ్యాపారాన్ని అపడానికి అయన ఏమీ చేయలేదు. దొంగవ్యాపారం వృద్ధి పొందింది. కంట్రోలు ధరలకు ప్రజ లకు వస్తువులు దొరకడమే దుర్లభమై పోయింది.

ఆదేవిధంగా రైతులకు, కౌలుదార్లకు మేలుకూర్చే జమీందారీ విధానం రద్దు చేయడానికి ప్రకాశంగారికి తీరిక లేక పోయింది. స్థానిక సంస్థలకు వయోజన వోటింగుహక్కును ఇచ్చేశాసనం చేయ డానికి టైము దొరకలేదు! ప్రజాక్షేమా నికి అవసరమైన ఏమంచిపని చేయ డానికీ మంత్రివర్గానికి తీరుబడి లేక పోయింది కాని!

నిరంకుశ శాసనాలకు తొందరపడు తున్నారు. ప్రజలచే ఎన్నుకోబడ్డారు. ప్రజల ఇబ్బందులను మరచారు. నిరం కుశోద్యోగులపై ఆధారపడి సామ్రాజ్య వాదుల పంథానే అనుసరించుతున్నారు. అన్ని ప్రభుత్వశాఖల్లోనూ క్రిందనుంచి పైవరకు లంచగొండితనం బలిసి పోయింది. మోటారు పర్మిట్లకు లంచాలు! మానె ఏగుమతులకు లంచాలు! యెటుచూసినా దొంగ మార్కెట్లు, లంచాలే! ప్రజల కష్టాలు తీర్చడానికి ఇంకెక్కడిది తీరిక?

ఎందుకీ తొందర

వాటిలోఅంతవెనుకబడివున్నా 'ప్రజా రక్షణబిల్లుకు' శాసనం చేయడానికి ప్రకాశం పంతులుగారు పరుగులు ఉరు కులు తీశారు. 1 వ తేదీన విత్తుబిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఆరోజునే సెలెక్టుకమిటీకి పంపించివేశారు. అపో జిషన్ పార్టీ ముస్లింలీగు నాయకుల యింత తొందరపాటు పనికిరాదని చెప్పినా లాభం లేకపోయింది.

సెలెక్టు కమిటీలో బిల్లులోవున్న నిరంకుశ సెక్షన్లను మార్చడానికి చేసిన సవరణలను ప్రభుత్వం తోసివేసింది. సలహాసంఘంలో ఒకజడ్జి వుండాలనే సవరణను నిరాకరించింది; సమిష్టి జరి మానాలను విధించినప్పుడు అప్పీలు చేసుకునే అవకాశమివ్వాలనే సవరణను తోసివేసింది. సలహాసంఘ తీర్పుపైన కోర్టులకు అప్పీలు చేసుకునే అధికార ముండాలనే సవరణను బుట్టదాఖలు చేసింది. ముస్లింలీగు నాయకుడు అన్న ట్లుగా సెలెక్టు కమిటీకి పంపడంవల్ల బిల్లు బాగుపడిందేమీ లేదు. మరింత అధ్వాన్నమయింది.

ప్రకాశంగారికి యూరోపియన్ సలహాదారులు

ఉదాహరణకు యూరోపియన్ పక్ష నాయకుడు సర్ స్టువార్టు టౌన్ ఫ్యాక్టరీ లోనుంచి పనివారిని తీసివేసేటప్పుడు ముందుగా కార్మికులతో సంప్రదించ నవసరం లేదని సవరణ తెచ్చాడు. కార్మికులకు విద్రోహకరమైన యీ సవ రణను ప్రభుత్వం అంగీకరించింది. పెట్టుబడిదారులయెడ తన పక్షపాతాన్ని రుజువు చేసుకుంది.

4 వ తేదీ సాయంకాలం 5 గంటలకు సవరించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. లీగునాయకుడు తమకు సెలెక్టు కమిటీ రిపోర్టు ఒకగంట ముందే చేరిం దనీ, వెంటనే చర్చవద్దనీ అభ్యంతర పెట్టినా లెక్క చేయకుండాప్రకాశంపంతులు 'రోడ్డు రోలరు'ను ముందుకుక్కులా పోయారు. ఆయనకు సర్ స్టువార్టు టౌన్‌గారి అండవుంది. సలహాసంఘాన్ని ప్రభుత్వం పెడుతుంది. దానికి విజ్ఞప్తి చేసుకోవచ్చునని డిటెయిన్ చేసినవారికి తెలుపుతుంది. కాబట్టి అంతా సక్రమం గానే వుందని యూరోపియన్ పెట్టుబడి దారు కాంగ్రెసు మంత్రివర్గానికి సర్టిఫి కేటు యిచ్చాడు. అయ్యోఖర్మా! ఎంత సిగ్గుచేటు.

బీగమ్ అమీరుద్దీన్‌గారు, వారంటు లేకుండా అరెస్టు, విచారణలేకుండా డిటెన్షన్, పత్రికల వార్తలను ముందు గానే సెన్సార్ చేయాలనడం ఘోరమనీ, సలహాసంఘ తీర్పునుకూడ ప్రభుత్వం అంగీకరించాలనే బాధ్యతలేదనీ అందు చేత ఇది రాక్షసశాసనం అనిపించుకొం టుందని ఆక్షేపించింది. కామ్రేడ్ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు యీ బిల్లు పౌరసత్వ హక్కులను నాశనం చేయడానికి ఉద్దే శింపబడిందని ఖండించారు. సలహా సంఘం అంగీకారం వుంటేగాని ఎవరినీ డిటెయిన్ చేయకూడదనే సవరణను ప్రభుత్వం తోసివేసిందన్నారు. అందు వల్ల ఎవరినైనా ఇండ్లోనుంచి కదల రాదని నిషేధించడానికి అవకాశముంద న్నాడు. కార్మికుల సమ్మె హక్కును యీశాసనము తొలగించుతూందని ఆక్షే పించాడు.

పిఠాపురం యువరాజా బిల్లును హృదయపూర్వకంగా బలపరచాడు. ఆంగ్లో-ఇండియన్ సభ్యుడు పెర్నాం డెజ్ శాంతిభద్రతల రక్షణకోసం శాస నం అవసరముందన్నాడు ప్రజల తర పున వచ్చిన అభ్యంతరాలను నిర్లక్ష్యం చేసి, యూరపియన్ సభ్యుడు, జమీం దారులు, పెట్టుబడిదారులు తాళం వేస్తుం డగా అసెంబ్లీలో 'ప్రజారక్షణ' బిల్లు మొదటి రీడింగు ప్యాసయింది.

ఫాసిస్టు 'రోడ్డు రోలరు'

5 వ తేదీ మంగళవారం సాయత్రం రెండో రీడింగు ప్రారంభమయింది. బిల్లులోని వివరాలను ఒక్కొక్క సెక్షన్ చర్చించసాగారు

శాసనం సంవత్సరానికి బదులు 3 నెలలు మాత్రమే వుండాలనీ, మళ్ళీ పొడిగించడం గెజిట్‌లో ప్రకటించటం ద్వారాగాకుండా ముందుగా అసెంబ్లీ అనుమతి పొందాలని మొదటి క్లాజుకు కామ్రేడ్ వెంకటేశ్వర్లు సవరణ తెచ్చాడు. మహమ్మద్ ఇబ్రాహీం బల పరచాడు. ప్రతి మూడునెలలకు అసెంబ్లీ అనుమతి తీసుకోవాలంటే శాసనమే నిరుపయోగమవుతుందని ప్రకాశం పంతులుగారు వాదించారు. సవరణను తోసివేశారు.

వ్యక్తులను విచారణలేకుండా డిటె యిన్ చేయడం' ఇంటర్న్ చేయడం సర్వాధికారమిచ్చే రెండో క్లాజు తొలగించాలని కామ్రేడ్ వెంకటే శ్వర్లు సవరణ తెచ్చాడు. దీనినికూడా ప్రకాశం మంత్రివర్గం నిరాకరించింది.

డిటెన్షన్ చేసేముందు సలహాసంఘ అనుమతిపొందాలనే సవరణను కామ్రేడ్ వెంకటేశ్వర్లు ప్రతిపాదించగా దానిని కూడ తోసివేసింది.

ఒక వ్యక్తిని అరెస్టుచేసిన పిదప నైనా అతని డిటెన్షనుకుగల కారణాలను వివరించాలని అలీబేగ్‌గారు సవరణ తెచ్చారు. 'ప్రజాశాంతి' దృష్టిలో వీల యినంతవరకే తెలియజేస్తామనీ, అన్ని కారణాలను తెలియజేస్తే వెంటనే ప్రజా శాంతికి ప్రమాదం జరుగవచ్చుననీ అంచేత తెలయజేయడానికి వీల్లేదని ప్రకాశంగారు వాదించారు. సలహాసం ఘానికిమాత్రం తెలుపుతారట. పై సవర ణనుకూడ తోసివేశారు.

సలహా సంఘానికిబదులు డిటెన్యూల కేసులు విచారించడానికి జ్యూడిషియల్ ట్రిబ్యూనల్ (న్యాయాధీశులతో కూడిన కమిటీ) ను నియమించాలని అలీబేగ్ గారు సవరణ తెచ్చారు. కాని దానిని కూడ ప్రకాశంగారు తోసివేశారు. సలహా సంఘంలో, అనధికారులే వుండాలనీ, ప్రతిజిల్లాలోనూ ఒక సలహా సంఘం వుండి శాసనం అమలుజరపడంలో వచ్చే కంప్లెయింటులను బహిరంగంగా విచా రించాలనీ, డిటెన్యూలు తాముగాని, తమ వకీళ్ళద్వారాగానీ వాదించుకోడానికి అవకాశమివ్వాలనీ సవరణలను కామ్రేడ్ వెంకటేశ్వర్లు తెచ్చాడు. వీటినికూడ ప్రభుత్వం త్రోసివేసింది. సలహా సంఘ అభిప్రాయాలను ప్రభుత్వం అమలు జరపాలని తెచ్చిన మరొక సవరణను ప్రభుత్వం నిరాకరించింది.

ప్రజలంటే భయం

ప్రజలపై సమిష్టి జరిమానాలను విధించే 5 వ సెక్షను తొలగించాలనే సవ రణను అలీబేగ్‌గారు ప్రతిపాదించారు. కామ్రేడ్ వెంకటేశ్వర్లు బలపరచాడు. ఇలా ప్రజలందరినీ శిక్షించడం ప్రజా ప్రభుత్వ సూత్రాలకే విరుద్ధమని వాదిం చాడు.

కాని ప్రకాశంపంతులుగారు దీనిని కూడ వ్యతిరేకించుతూ కొన్ని ప్రదేశా లలో ప్రజలు హద్దుమీరి పోతున్నారనీ, సివిల్ గవర్నమెంటు శాంతిని కాపాడ టను అసాధ్యమైపోయిందనీ వాదిం చారు. వారింకా యిలా అన్నారు "వేలకొలది ప్రజలు వూరేగుతూ వెళ్ళి భూములను పంటలను ఆక్రమించు తున్నారు. ప్రభుత్వోద్యోగులు పరిస్థితు లను అదుపులో వుంచలేకపోతున్నారు. కాబట్టి ప్రజలపైన సమిష్టి జరిమానాలు విధించడం అవసరమని" వాదించారు. సవరణను తోసివేశారు.

ఇవన్నీచూస్తే ప్రకాశంగారు ప్రజ లంటే భయపడుతున్నారు. సమిష్టి జరి మానాలు వేస్తామని బెదరించుతూ బిటీషువాళ్ళమాదిరిగానే నిర్బంధవిధానం ద్వారా శాంతిని కాపాడాలని చూస్తు న్నారు. ప్రజల కష్టాలను తీర్చాలనే కర్తవ్యం ఎపుడు నెరవేర్చడంలేదో, ఇంకమిగిలేది బెదిరించి పరిపాలించ డమే అదే సామ్రాజ్యవాదుల పద్ధతి. దానినే ప్రకాశం పంతులుగారు అనుస రించుతున్నారు.

తమకు అన్యాయం జరిగిందనుకున్న వారు సలహాసంఘానికి అప్పీలు చేసు కునే అవకాశం వుండాలని సమిష్టి జరి మానాల సెక్షనుకే కామ్రేడ్ వెంక టేశ్వర్లు యింకో సవరణ ప్రతిపా దించాడు. కాని దీనినికూడ ప్రభుత్వం త్రోసివేసింది. అంటే ప్రజలపైన విశ్వా సము పోయిన ప్రభుత్వానికి తాము నియ మించే సలహా సంఘాలపైనకూడ నమ్మ కము లేదన్నమాట.

కార్మికుల సమ్మెహక్కును నిషే ధించే 8వ క్లాజు తొలగించాలని కామ్రేడ్ వెంకటేశ్వర్లు సవరణ తెచ్చాడు. ప్రభు త్వము నిరాకరించింది.

అలీబేగ్‌గారు ఇంకోసవరణను ప్రతి పాదించారు. కార్మికులు తమకు ప్రమా దము వుందనే భయంతో పనిలోకివెళ్ళక పోతే శిక్షించరాదనీ, భయం సకారణ మైనదో కాదో విచారించేహక్కు కోర్టుకే వుండాలనీ కోరారు. దీనిని బల పరుస్తూ పోకర్‌గారు ప్రాణభీతివున్నా సరే పనిలోకి వెళ్ళాలని కార్మికులను నిర్బం ధించడం న్యాయం కాదని వాదించారు. కాని ప్రకాశం పంతులుగారు దీనిని కూడ తోసివేశారు.

పత్రికలపై, దాడి

పత్రికలు ప్రకటించే వార్తలను ముందుగా ప్రభుత్వ సెన్సారుకు అంద జేయాలని నిర్బంధించవచ్చుననే 9 వ క్లాజును రద్దుచేయాలని కామ్రేడ్ వెంకటేశ్వర్లు యింకో సవరణ తెచ్చాడు. దీనిని ప్రభుత్వం తోసివేసింది.

యుద్ధకాలంలో సామ్రాజ్యవాదులు యీ దుష్ట క్లాజును, డిఫెన్సు ఆక్టులో ప్రవేశపెట్టితే దేశం, ప్రజలందరూ నిరసించారు. పత్రికలన్నీ దీన్ని ఖండిం చాయి. కాని నేడు మద్రాసు అసెంబ్లీలో ఈ సవరణను బలపరచడానికి సభ్యు లలో ఒకరూ ముందుకురాసాహసిం చలేదు. శాసన సభ్యులతమకర్తవ్యాన్ని మరచారు.

ఆస్తుల ఆక్రమణ

10 వ క్లాజు ప్రకారం ప్రభుత్వం ఎవరి ఆస్తినైనా "ప్రజాశాంతికి" అవు సరమనే సాకుతో ఆక్రమించుకోవచ్చు. దీనిని రద్దుచేయాలని కామ్రేడ్ వెంక టేశ్వర్లు సవరణ తెచ్చాడు. ఇదికూడ బలపరచే వారుకూడా లేకుండాపోయింది

అల్లా ఆక్రమించుకొన్న ఆస్తులకు ప్రభుత్వం దయతలచినంత నష్టపరి హారంగాక, సక్రమమైన, తగినంతనష్టపరి హారం యివ్వాలనే సవరణను అలీబేగ్ గారు ప్రతిపాదించారు. బి. పోకరుగారు బలపరచారు. కాని దీనినికూడా ప్రభు త్వము నిరాకరించింది.

వెట్టి చాకిరీ

లా అండ్ ఆర్డరు కాపాడటానికి తమకు సాయపడమని ప్రజలను కమాం డీరు చేయవచ్చునని 11 వ సెక్షను ప్రభు త్వానికి అధికారమిస్తోంది. అంటే ఒక విప్లవకారుణ్ని అరెస్టుచేయడానికి పోలీ సులు ఆ వీధిలోవున్న వారిని తమకు తోడ్పడమని నిర్బంధించవచ్చు. ఇంకే దైనా చేయమని పోలీసులు ఆజ్ఞాపించ వచ్చు. ఈ క్లాజును తొలగించాలని కామ్రేడ్ వెంకటేశ్వర్లు సవరణ ప్రతి పాదించాడు. కాని దీనికికూడా బలపరచే శాసనసభ్యుడు లేకపోయాడు.

ఆలీబేగ్‌గారు ఉద్యోగుల ఆజ్ఞలు నోటిమాటల్తో గాకుండా, లిఖితపూర్వ కంగా వుండాలని ఒకసవరణ ప్రతిపాదిం చారు. దీనిని మహమ్మద్‌యిస్మాయిల్ గారు బలపరచారు.

దీనినికూడ ప్రకాశంగారు ఎదిరిం చారు. సవరణ ఓడిపోయింది.

ఇక తక్కిన 12 మొదలు 19 వరకు ... నిబంధనలు 5 నిముషాలలో అంగీ కరించబడినాయి.

ఇళ్ళు, ఆ పీసులు ... సోదాలు చేసేటందుకై ... అధికారం ఇచ్చే 12 వ క్లాజు ... లని కామ్రేడ్ పిల్లలమర్రి ... నిరాకరించారు.

వారంటు లేకుండా అరెస్టు ... దుకు అధికారం ఇచ్చే 13 వ ... కూడా రద్దుచేయాలనే కామ్రేడ్ ... మర్రి సవరణ బలపరచేవారు ... త్రోసివేయబడింది.

అదే విధంగా 14 మొదలు ... వలకూ క్లాజులూ చర్చ లేకుండా ... రించబడినాయి

ఆర్డినెన్సును రద్దుచేసే 19వ ... ఒక ఉపనిబంధనకు (ఆర్డినెన్సు ... జరిగిన చర్యలను చట్టంక్రింద జరిగిన ... గానే భావించాలని తెలుపుతూంది) ... చేయాలని కామ్రేడ్ పిల్లలమర్రి ... సవరణను బలపరచేవారు లేరని ... వేశారు:

తర్వాత బిల్లుయొక్క ... ఆమోదించబడింది.

లీగ్ సభ్యుల దృక్పథం

మహబూబ్ అలీబేగ్ ఈ బిల్లు చట్టం పుస్తకంలో వుండవల్సినది కాదనీ, దీనిని ముస్లింలీగు ఎంతమాత్రమూ అంగీ కరించదనీ చెప్పారు, అత్యవసర పరిస్థితు లలో ఈ పని చేయవలసి వచ్చిందనే ప్రధానివాక్యాన్ని అంగీకరించలేమన్నారు. తమ వ్యతిరేకత కమ్యూనిస్టుల వ్యతిరే కత ఒకే మాదిరిది కాదన్నారు. అందు చేతనే 2 వ నిబంధనను తొలగించడానికి తాము ఒప్పుకోలేదన్నారు. (డిటెయిన్ చేయగల అధికారం ఇచ్చే నిబంధన) ప్రభుత్వానికి అటువంటి అధికారాలు వుండాలన్నారు.

ఒకప్పుడు స్వాతంత్ర్యం, హక్కుల కోసం పోరాడినవారే నేడు వాటిని భంగ పరచడానికి తయారయారని మహీద్ ఖండించారు.

రౌలట్ చట్టం వంటిదే బిల్లు

కామ్రేడ్ పిల్లలమర్రి ఈవిధంగా ఉపన్యసించారు.

"సమాజానికి నష్టం కలిగిస్తున్నది కమ్యూనిస్టులు కారు. ధనవంతులే దీని కంతకూ కారణం. రైతుల, కార్మికుల కోరికలను అంగీకరిస్తూ శాసనాలు జరి గితే తప్ప దేశంలో వస్తూన్న సంక్షో భాన్ని ప్రభుత్వం నిలపలేదు. ప్రభుత్వం చేస్తూన్న ఈబిల్లుకూ రౌలట్ చట్టానికీ ఏమీ తేడాలేదు."

తర్వాత చర్చలకు ప్రధానిసమాధానం ఇస్తూ ఏడాదిలో కమ్యూనిస్టు ప్రమాదం రద్దు చేస్తానని ప్రగల్భం పలికారు.

"ఇటువంటి చట్టం చేయదగింది కాదని మేమే చెప్పాము. కాని మరో మార్గం లేకపోయింది. కమ్యూనిస్టులు ఏమీ చెయ్యకపోతే ఈచట్టం వారి నేమీ చేయదు రౌలట్ చట్టాన్ని గురించి ఎవరో తడివారు. ఆచట్టం క్రింద వచ్చే నేరం చేయకపోవడం చేతనే రౌలట్ చట్టం అటుకు నిర్జీవం అయిపోయింది అలాగే ఇదీ అయిపోతుంది.

ఫాసిస్టు శాసనం

ఈ విధంగా ఒక నిరంకుశ ఫాసిస్టు శాసనం లా బుక్కులోకి ఎక్కింది. ప్రకాశం పంతులుగారు సామ్రాజ్యవాద దెయ్యానికి ముడుపు చెల్లించారు. ప్రజ...

(మిగతా 2 వ పేజీలో)

సూర్యాపేట విద్యార్థుల అఖండ విజయం

హెడ్మాష్టరు దుండగాల ఆటకట్టు

హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యపోరాట ఫలితం

సూర్యాపేట హైస్కూలు విద్యార్థులు ఫిబ్రవరి 15 నుండి 18 తేదీవరకు సమ్మె చేసి అఖండ విజయం సాధించారు. హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యత ముందు అధికారులు లొంగిరాక తప్పింది కాదు. ఇప్పటి సమ్మెకు పూర్వవృత్తాం తము కొంత తెలుసుకోవటం అవసరం.

కరీంనగర్ హైస్కూలునుండి కొంత మంది విద్యార్థులను తొలగించినందుకు సూర్యాపేట విద్యార్థులు సానుభూతి సమ్మె చేశారు. హెడ్మాష్టర్ పోలీసులచే విద్యార్థులపై లాఠీచార్జీ చేయించాడు. ఈ దుండగాన్ని నిరసించుతూ సూర్యాపేట విద్యార్థులు, కార్మికులు సమ్మెచేశారు. రిజర్వు పోలీసులు తిరిగి వారిపై అఘాయిత్యాలు సాగించారు. కార్మికులను పని నుండి తొలగించారు. పట్టణ ప్రజానాయకులను కొంతమందిని అరెస్టుచేశారు. సూర్యాపేట హైస్కూలు విద్యార్థులను పదముగ్గురిని స్కూలునుండి తొలగించారు.

గంజాయి - త్రాగుబోతు

[illegible]దగాడు అయిన హెడ్మాష్టరు అంతేగాక హెడ్మాష్టరు వట్టి అవినీతి పరుడు. విద్యార్థులపై నిర్బంధచర్యలు జరపటమేగాక వారినుండి లంచాలు తీయడం పరిపాటి. పంతుళ్ళపైన, ప్రొపెసర (ప్యూన్లు) పైన అధికారాలు చలాయించడం, వెట్టి చేయించుకోవడం మామూలు. వీటికి మరికొన్ని "సద్గుణాలు" కూడా వున్నాయి. జూదం (జువ్వా) ఆడతాడు గంజాయి తాగుతాడు. అజమాయిషీపేరిట విద్యార్థుల ఇండ్లకు, పంతుళ్ళ ఇండ్లకు రాత్రిళ్ళు వెళ్ళటం. అసభ్యమైన పనులుచేయడం. పిలిచే చీవాట్లుతిని రావడం ఈయన నిత్యకృత్యం.

ఈ అవమాన పరిస్థితులనుండి బైట పడటానికై విద్యార్థులు సమ్మె చేయదలిచారు. ఈ క్రింది కోర్కెలు నెరవేర్చనిచో ఫిబ్రవరి 15 నుండి సమ్మెచేస్తామని నోటీసిచ్చి, ఫిబ్రవరి 15 వ తేదీ నుండి సమ్మె ప్రారంభించారు.

విద్యార్థుల కోర్కెలు

విద్యార్థుల కోర్కెలివి: (1) హెడ్మాష్టరును ఆ పదవినుండి తొలగించాలి. ఆయన చేసిన దుండగాలను విచారించాలి. (2) ఇదివరకు సమ్మెలో తొలగించబడిన విద్యార్థులను స్కూలులో చేర్చుకోవాలి. (3) విద్యార్థులచే నడుప బడే హాస్టలుపై నిర్బంధాలు తొలగించాలి. (4) విద్యార్థి యూనియన్‌ను గుర్తించాలి (5) సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడిన ప్రజానాయకులను విడుదలచేయాలి (6) విద్యార్థి హాస్టలు నాయకులైన ధర్మ భిక్షం, అనంతరామారావ్‌గారలను విడుదల చేయాలి. (7) విద్యార్థులపైనున్న నిర్బంధాజ్ఞలు తొలగించాలి. (8) విద్యార్థులకు అవసరమైన కిరోసిన్ మొదలైన అవసర వస్తువులు ఇప్పించాలి.

ఫిబ్రవరి 15 నుండి 18 వ వరకు సమ్మె దిగ్విజయంగా సాగింది. కాంగ్రెస్ కమ్యూనిస్టు, లీగు విద్యార్థులందరూ, హిందూ-ముస్లిమ్ భేదాలు పాటించక సమ్మెకమిటీని ఎన్నుకొని సమ్మెను జయ[illegible]

పోలీసు అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు సమ్మెను భగ్నంచేయాలని ప్రయత్నించారు. రౌడీలకుకల్లుపోయించి విద్యార్థులపైకిపంపారు. తహసీల్ సెగేదారుని కొడుకు ఖాన్ అనేరౌడీ పికిటింగు చేస్తున్న 15 గురువిద్యార్థులను కొట్టాడు. ఇది సహించక విద్యార్థులు అతనికితగిన బుద్ధిచెప్పారు. అతడు సబిన్‌స్పెక్టర్‌తో మొత్తుకొనగా 10 మంది పోలీసులతో అతడు వచ్చి విద్యార్థులను బెదరించాడు.

సమ్మెనుభగ్నం చేయడానికి అధికారులకుట్ర

విద్యార్థినాయకులలో ఒక ముస్లిం యువకుడున్నాడు. అయన పేరు ముర్తజా అలీబేగ్. ఈయన తండ్రి ప్రభుత్వోద్యోగి. తండ్రి సమ్మెలో పాల్గొనవద్దని ఈయనపై ఎన్నోవిధాల ఒత్తిడి తెచ్చాడు. కాని అలీబేగ్ వినలేదు తుదకు ఇంటికి వెళ్ళడంకూడా మానివేశాడు. సూర్యాపేట పోలీసు యిన్‌స్పెక్టరు అలీబేగ్‌ను తన ఇంటికి తీసుకుపోయి "నీవు ముస్లిం విద్యార్థివి. నీవు ముస్లిం ప్రభుత్వాన్ని ఎదుర్కోటం పనికిరాదు" అని మత ద్వేషం పెట్ట జూచాడు. అదీ లాభంలేకపోతే 2గంటల నిర్బంధించి వదలివేశాడు

స్థానిక కాంగ్రెసువాదుల ధోరణి

స్థానిక కాంగ్రెస్‌వాదులైన ఓరుగంటి వెంకన్న, ఆర్యవైశ్య విద్యార్థులను, హాస్టల్ విద్యార్థులను సమ్మెనుంచి విరమింపజేయడానికి ప్రయత్నించాడు. డాక్టర్ శర్మకూడా సమ్మెలో పాల్గొంటే పర్కార్ హాస్టలు విద్యార్థులను, హాస్టలు నుండి వెళ్ళగొడతానని బెదరించాడు. కనపర్తి నాగభద్రంగారనే మరొక కాంగ్రెసువాదికూడా సమ్మెను విచ్ఛినంచేయడానికి ప్రయత్నించాడు. కాని వీరి ఆటలు సాగలేదు.

ప్రతిరోజు స్కూలువద్ద పికెటింగు శాంతంగా జరిగింది. సాయంత్రము 400 మంది విద్యార్థులు "హిందూ-ముస్లింలు ఏకంగావాలి; హెడ్మాష్టరు దురంతాలు నశించాలి" అనే నినాదాలతో ఊరేగేరు. విద్యార్థులెవరూ స్కూలుకు రాకపోవడంజూచి హెడ్మాష్టరు స్కూలు మూసివేశాడు.

పై అధికారి రాక- విద్యార్థుల విజయం

నాల్గురోజుల సమ్మె జయప్రదంగా జరిగాక 19 వ తేదీన విద్యాశాఖ సదరు మొహతెమిం సూర్యాపేట వచ్చాడు. హెడ్మాష్టర్ లంచగొండితనాన్ని, దుండగాలను విచారించాడు. విద్యార్థులనుండి హెడ్మాష్టరు కాజేసినవాటికి డబ్బుఇప్పించాడు. స్కూలునుండి తొలగించిన విద్యార్థులను మళ్ళా చేర్చుకొంటామనీ, విద్యార్థి యూనియన్‌ను గుర్తించుతామనీ హెడ్మాష్టరును మూసం దినాలలో తొలగించుటకు పైఅధికారులకు రికమెండ్ చేస్తాననీ, విద్యార్థి నాయకులకు అభయమిచ్చాడు. తిరిగి తొలగింపబడ్డ విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొన్నారు.

రౌడీల క్షమార్పణ

[illegible]

హొందారు. 20 వ తేదీనుండి పాఠశాలలోకి వెళ్ళారు.

విద్యార్థుల ఈ విజయం జూచి ఇదివరలో విద్యార్థులను కొట్టిన రౌడీ విద్యార్థుల వద్దకు వచ్చి క్షమాపణ కోరాడు. సమ్మెదినాలలో ఒక విద్యార్థిని బూటు కాలితో తన్నిన మరొక ఉద్యోగికూడా వచ్చి తిప్పి క్షమించండని బ్రతిమాలాడు హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యపోరాటము అన్ని అవరోధాలను దాటి దిగ్వి[illegible]

"మన గమ్యస్థానం దూరమవుతుంది"

కమ్యూనిస్టులపై నిర్బంధాలు ఆపమని హెచ్చరిక

పండిత నెహ్రూకు ఉర్దూ మహాకవి జోష్

[ఉర్దూ సాహిత్యంలో మహాకవి ఇక్బాల్ తరువాత జోష్ మలిహాబాదీది అగ్రస్థానం, విప్లవకవి (షైర్-ఎ-ఇంక్విలాబ్) అని ఆయన బిరుదు. జోష్ మలిహాబాదీ పండిత జవహర్‌లాల్ నెహ్రూకు స్నేహితుడు. మనదేశంలో కమ్యూనిస్టులపై సాగుతూన్న దాడిని గురించి ఆయన నెహ్రూకు యీ క్రింది లేఖ వ్రాశారు]

ప్రియమిత్రమా! జవహర్‌లాల్ నెహ్రూ!

నేను రాజకీయాలకు దూరంగా వుండే మనిషినని మీ రెరుగుదురు. కాని రాజకీయంగా, వైజ్ఞానికంగా మనమాతృదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం తపించని కవిగాని, రచయితగాని మన దేశంలో ఒక్కడూ లేడు

ఈ గాఢవాంఛవల్లనే నేను మీకీ ఉత్తరము రాస్తున్నాను. మన స్వాతంత్ర్య సాధనతో మీకు దృఢమైన సంబంధం వుండిగాబట్టి, మీకీ ఉత్తరం రాస్తున్నాను.

మన ప్రధాన రాజకీయ పక్షంలోని అభ్యుదయ కాముకులకు మీరు నాయకత్వం వహిస్తున్నారు. సంపూర్ణస్వాతంత్రాన్నీ, విప్లవాన్నీ, సామ్యవాదాన్నీ మీరు వాంఛిస్తున్నారు.

దేశవ్యాపితంగా కమ్యూనిస్టులపైనీ, రైతు కార్మిక నాయకులపైనీ జరుగుతూన్న నిర్బంధాలు నాకు చాలా ఆందోళన కలిగించాయి.

ప్రజా ప్రభుత్వాల పాలనలో

మీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలూ నాగుతున్నప్పుడు యీ నిర్బంధాలు జరపడం, నా ఆందోళనను ద్విగుణీకృతం చేశాయి.

వారిపై నేరారోపణ చేసేందుకు సైనిక రహస్యాలను బయటపెట్టారన్నారు. వాటిని నేను చదివాను.

వారు వ్రాసినదంతా నిజమేఅయితే అటువంటి దేశభక్తులపార్టీని దేశంలోని ప్రజలందరూ అభినందించాలి అటువంటి ఉత్కృష్టకార్యం చేసినందుకు. ముఖ్యంగా మీరూ, మీ ప్రభుత్వమూ వారినభినందించాలి.

వారు రాసినది నిజం కాకపోతే, కేంద్ర సైనికాధికారులు దానిని ఖండించాలి. సైనిక కుట్రలకు సంబంధించిన యీ వార్త ప్రచురణపై యిప్పటికి సుమారు ఆరు నెలలైనప్పటికీ, అది అబద్ధమని చెప్పడానికి సైనికాధికారులు సాహసించలేదు. ఈ విషయం మీరెరిగినదే.

కాంగ్రెసు నణచడానికి

ఈ కుట్రలు కాంగ్రెసు నణచడానికి జరుగుతున్న ప్రయత్నాలనడం స్పష్టం. అయినా, కాంగ్రెసు ప్రభుత్వంలో వున్నప్పటికీ- బ్రిటిష్ సైనికాధికారులూ పోలీసులూ-ఆరు మాసాలంతర్వాత మీకుగూడా తెలియకుండా (నెహ్రూ పామీదత్తుకిచ్చిన సమాధానం- సం.) కమ్యూనిస్టులమీద విరుచుకపడడం వింతగా వుంది.

పండిట్‌జీ! నన్ను క్షమించండి. ఈ దాడుల విషయమై మీరు చేసిన ప్రకటన నన్నేమి సంతృప్తి పరచలేకపోయింది. ఈ గర్హ్యనీయమైన, చట్టవిరుద్ధ చర్యలకు కారణం ఎవరో నే నడగవచ్చునా?

కాంగ్రెసువాదులకూ కమ్యూనిస్టులకూ మధ్య గల విభేదాలను వినియోగించుకుని, బ్రిటిష్ సామ్రాజ్యవాదం మనదేశంలో తన స్థానాన్ని దిట్టపర్చుకోవడానికి ఎత్తువేస్తోందని, దీనినిబట్టి స్పష్టంగా తెలుస్తోంది కాబట్టి యీదాడి ఒక్క కమ్యూనిస్టుల మీదనే కాదు; మన స్వాతంత్రోద్యమము అంతటిపైనాచేసిన దాడియిది.

మద్రాసు రాష్ట్రంలో కమ్యూనిస్టులపై జరపబడిన దాడి చాలా నీచమైనది. సిగ్గులేనిపనది. దాన్ని గురించి ఆలోచిస్తే, నా కెంతో బాధ కలుగుతోంది.

ఈనాడు ప్రధానమంత్రి ప్రకాశం గారు కమ్యూనిస్టులపై చేస్తున్న ఆరోపణలు కొద్దిమాసాల క్రితమే, సరిగ్గా అదే పద్ధతిలో కాంగ్రెసువాదులపై బ్రిటిష్‌ప్రభుత్వం చేసిందన్న విషయం మీరు మరిచిపోలేదనుకుంటాను.

సామ్రాజ్యవాదుల ఆజ్ఞానుసారం చిన్న పెద్ద సోదరుణ్ని (కాంగ్రెసు) కొట్టిన పోలీసులే, నేడుచిన్న సోదరుణ్ణి (కమ్యూనిస్టు) హతమార్చడానికి ప్రయత్నిస్తున్నారు. కానిదీన్ని ఆజ్ఞాపించిన దెవరు?

కార్మికుల్నీ, రైతుల్నీ, కమ్యూనిస్టులనూ పోలీసులు కాల్చి చంపుతోంచేయీ రక్తపాతమంతటికీ కమ్యూనిస్టులేకారణమని ప్రకాశంగారు పలుకుతూ వుండడం మాత్రం, చిత్రాతిచిత్రంగావుంది!

చేత దీపం పుచ్చుకుని దొంగతనానికి వెళ్ళేవాడు, ఎంత ధైర్యవంతుడై వుండాలి!

వీటన్నిటినీ మీరు ఆలోచించాలని నేను ప్రార్థిస్తున్నాను.

పండిట్‌జీ! ఈవిషయాన్ని మీరు వెంటనే అదుపాజ్ఞల్లోపెట్టి యీ ప్రమాదకరమైన పద్ధతిని ఆపకపోతే, కాంగ్రెసుకు తీరనినష్టం జరుగుతుంది.

సామ్రాజ్య వాదుల కుతంత్రాలను, జాగీర్‌దార్లు, పెట్టుబడిదార్లు, అధిక లాభాలు గుంజేవాళ్ళు చేస్తున్న దోపిడీని అరికట్టడానికి, కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులూ సహకరించవలసిన అత్యవసర దశ యిప్పుడు వచ్చింది.

వాగ్దానాలు చెల్లించండి

సామ్రాజ్య వాదుల పద్ధతిలో [illegible] తమ దుష్కృత్యాలను కప్పుకుంటూ దేశవ్యాపితంగా జరుగుతున్న ప్రజా పోరాటాలను అణచివేయడం మాని, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను కాంగ్రెసు మంత్రివర్గాలు చెల్లించవలసిన సమయం వచ్చింది.

నేను చాలమంది కమ్యూనిస్టుల ఎరుగుదును. వారి సభలకు [illegible]రయ్యాను. ఆదర్శవంతమైన వారి దేశభక్తిపైనీ, సామ్రాజ్యవాద వ్యతిరేకతపైనీ, విప్లవంపట్ల వారికున్న అచంచల విశ్వాసంపైనీ, నాకు అపారమైన గౌరవముంది.

ఈ నిర్బంధ చర్యలన్నీ వారిపార్టీ ఇస్తున్న ఆదర్శ సందేశాన్ని అణచి వేయలేవు.

కాంగ్రెసులో మీకున్న అగ్రస్థానాన్ని వినియోగించి, మంత్రివర్గా లనుసరిస్తున్న యీవిధానాన్ని అపుచెయ్యకపోతేసామ్రాజ్యవాదులకువ్యతిరేకంగా చేయబోయే ఐక్యపోరాటం బలహీనమవుతుంది. ఇన్నేళ్ళనుండి మీరు విసుగూ విరామంలేకుండా ఏలక్ష్యం కోసం పాటుబడుతున్నారో ఆ స్వరాజ్యాన్ని సాధించడం అలస్యంఐనగాక తప్పదు.

నేనేకాదు, అభ్యుదయ కాముకులయిన చాలామంది సాహితీకారులు, యీపరిస్థితుల విషయమై చాలా ఆందోళన పడుచున్నారు.

కమ్యూనిస్టుల విధానంపట్ల మీకు కొన్ని అభిప్రాయ భేదాలున్నాయని నాకుతెలుసు. ఇవి ఒకసోదరుని పట్ల ఇంకో సోదరునికి వున్న అభిప్రాయ భేదాలు వంటివి మాత్రమే. 1946 డిసెంబరులో కమ్యూనిస్టుల గురించి నేను మీతో మాట్లాడాను. నాయెదుట కమ్యూనిస్టు నాయకులతో చర్చిస్తానని మీరు నాకు వాగ్దానంచేశారు. అందుకోసంనేను ఎదురుచూస్తున్నాను.

నానాటికి విషమిస్తున్న యీ విషాదకరమైన పరిస్థితులనుబట్టిచూస్తే మీరు కమ్యూనిస్టులను కలుసుకొనక పూర్వమే యీదాడిని ఆపుచేయడానికి తగినచర్య తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

లేకపోతే మన గమ్యస్థానమైన స్వాతంత్ర్యం మనకు దూరమౌతుంది.

భవదీయుడు,
జోష్ మలిహాబాదీ.

ప్రజలను వంచించే బూటక కమిటీ బహిష్కరణ

నల్లగొండ దురంతాలను విచారించే బూటక కమిటీకి నల్లజండాల ప్రత్యక్షం

[మా విలేఖరి]

తరతరాలుగా మధ్యయుగపు పైశాచికదౌర్జన్యాలకు దోపిడీకి గురియౌతున్న ప్రజలలో ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీ చైతన్యం రగుల్కొల్పాయి. ఆత్మవిశ్వాసం ప్రబోధించాయి. దేశముఖుల, జాగీర్దారుల, వారితొత్తుల దౌర్జన్యాలను ఐక్యతతో ప్రతిఘటించేటట్లు చేశాయి.

నల్లగొండ జిల్లాలో ఈ చైతన్యం మరింత ప్రస్ఫుటంగా కన్పించింది. ప్రజలు తమకష్టాలను అనేకసార్లు ప్రభుత్వానికి తెలుపుకొన్నారు. ఆంధ్రమహాసభ,ప్రజలపై గావింపబడే దోపిడీ, దౌర్జన్యం, అన్యాయాలగురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చింది.

కాని ప్రభుత్వం ప్రజలను జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్న జాగీర్దారులను, దేశముఖులను, ఉద్యోగులను శిక్షించలేదు, సరికదా, ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీలను అణచడానికి పూనుకొంది. కార్యకర్తలను జైళ్ళలో త్రొక్కింది. దేశముఖుల రౌడీలు కొమరయ్యలాంటి వీరుని హత్యచేసినా వారిపైచర్య తీసుకోలేదు. గ్రామాలపై రిజర్వు పోలీసులను పంపి అఘాయిత్యాలు చేయించింది.

ప్రజలు ఈనిర్బంధవిధానానికిలొంగక పోతే, మిలిటరీని పంపి దాడులు గావించింది. 18 మందిని చంపింది, 1500కు పైగా జైళ్ళలో పెట్టింది. అరెస్టయిన వారిని క్రూరంగా పోలీసు అధికారులు హింసించారు. మిలిటరీ గ్రామాలపైబడి చేతికివచ్చిందల్లా దోచుకున్నారు. స్త్రీలను అవమానించారు.

ప్రభుత్వం ఎంత క్రూర దమనవిధానం అవలంబించినా ప్రజలు లొంగలేదు. సంస్థానంలోనేగాక, భారతదేశమంతటా నైజాం ప్రభుత్వ దురంతాలను ఖండించారు. నిష్పాక్షిక కమిటీనివేసి దురంతకులను శిక్షించాలని, ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు.

ఈ ఒత్తిడికి తట్టుకోలేక ప్రభుత్వం ఒక కమిటీవేసింది. ఈ కమిటీని వేయుటలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి?

విచారణ కమిటీ ప్రకటించుటలో ఉద్దేశ్యం?

దురంతాలు చేసినవారిని శిక్షించడం గాని, ప్రజల కష్టాలను తీర్చడానికిగాని ఈ కమిటీని వేయలేదు. పైగా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు అన్యాయాలకు పూనుకోబట్టే సైన్యాలను పంపవలసి వచ్చిందని ఈ బూటకపు విచారణద్వారా ప్రభుత్వం ఋజువుచేయ దలచుకుంది. అందుచేతనే న్యాయం కలగజేసే నిష్పక్షపాతుల నెవ్వరినీ ఈ కమిటీలో వేయలేదు.

ప్రభుత్వ తొత్తులతో కూడిన కమిటీ

విచారణ కమిటీ సభ్యులు ఎవరు? మాల్గుజారీ మోతెమదు (రెవిన్యూ కార్యదర్శి) అయిన సావిడ్స్ అనే ఇంగ్లీషువాడు, ఇతడే కమిటీకి అధ్యక్షుడు. మరి ఇద్దరు వకీళ్ళు. వారు: అక్బరాలీఖాన్ (బారిష్టర్), జి. రామాచారి (వకీలు). అక్బరాలీఖాన్ స్వయంగా ఒక జాగీర్దారు. ఇక రామాచారిగారివిషయం చాలా వుంది. ఈయన గురుగుంట సంస్థానానికి వకీలు. ఆ సంస్థానంలో పెత్తనం ఈయనదే అనే చెప్పవచ్చు. ఈయన హైద్రాబాద్ స్టేటుకాంగ్రెసులో వుండి ప్రభుత్వ ఏజంటుగా పనిచేసేవాడు. కాంగ్రెసు రహస్యాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలుపు తుండేవాడు ప్రభుత్వానికి నమ్మినబంటు. రామాచారి విషయమై తమ కమిటీలో వేసుకొంటున్నట్లు ప్రభుత్వం కాంగ్రెసుకు తెలియపరిచింది. ఈ నియామకంపై కాంగ్రెస్ అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా కోరినది. ఆలోచించి తగు జవాబిస్తామని కాంగ్రెసు ప్రత్యుత్తరమిచ్చింది. కాంగ్రెస్ ఎలాగూ అంగీకరించదని తెలుసుకొని, రామాచారి కాంగ్రెసుకు రాజీనామా పెట్టాడు. విచారణకమిటీ సభ్యత్వాన్ని అంగీకరించాడు.

బూటకపు కమిటీని బహిష్కరించాలని ఆంధ్రమహాసభ విజ్ఞప్తి

ఇట్టి బూటకపు విచారణకమిటీవల్ల కలిగే ఫలితం శూన్యమని, దానిని బహిష్కరించ వలసిందిగా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. ఆకునూరు, మాచిరెడ్డిపల్లెలలో జరిగిన దురంతాలపై వేసిన విచారణ కమిటీలు ఎలా పనిచేయలేదో, ఎలా నిష్ప్రయోజన మయ్యాయో తెలియజేశాయి. ప్రజలకు న్యాయం కలుగ చేయాలంటే క్రింద కోర్కెలను నెరవేర్చాలన్నాయి.

1. నల్లగొండ జిల్లానుండి మిలిటరీని పూర్తిగా తొలగించాలి, గ్రామాల రిజర్వు పోలీసును తొలగించాలి. 2. జైళ్ళలో ఉన్న వారినందరినీ, ప్రజలనూ, నాయకులనూ,వెంటనే విడుదలచేయాలి. ఇంక ఇతరులపైగల వారంట్లు రద్దు చేయాలి. 3. కేసులన్నిటినీ ఉపసంహరించుకోవాలి. 4. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ సంఘాలపై గల నిషేధాన్ని రద్దుచేయాలి. 5. నల్లగొండ జిల్లా ప్రజలమీద విధించిన లక్ష రూపాయల సమిష్టి జుర్మానాను రద్దుచేయాలి. 6. హత్యలు, దోపిళ్ళు చేయించిన దేశముఖులను, జమీందార్లను, వారి ఏజంట్లను, రౌడీలను అరెస్టుచేసి శిక్షించాలి. 7. విచారణ కమిటీలో ప్రజల తరపు వారుండాలి. మొదటినుండి యిప్పటి వరకు ప్రజలపైన జరుగుచున్న దోపిడీ అక్రమాలు, అక్రమవసూళ్ళు,అన్యాయాలను విచారించాలి. పోలీసు, మిలటరీ దాడులలో జరిగిన అఘాయిత్యాలు, కాల్పులనుగూర్చి విచారించాలి.

పై విధంగా జరిగినప్పుడే విచారణ వలన ప్రజలకు న్యాయం కలుగుతుంది. లేకపోతే వట్టి బూటకమవుతుంది.

కాబట్టి పైవిధంగా చేయాలని ప్రజలందరూ కోరాలి. ఇదేమీ చేయకుండా ఇప్పుడువిచారణతంతు జరుపుతున్నారు, కాబట్టి ఇప్పటి విచారణ కమిటీని ప్రజలు బహిష్కరించాలి. ఈ విచారణ కమిటీ గ్రామాలకు వచ్చినప్పుడు ప్రజలెవరూ దానిముందు సాక్ష్యం, వాఙ్మూలాలు ఈయరాదు—అని కోరాయి.

సూర్యాపేట తా॥లో బహిష్కరణ

ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల విజ్ఞప్తి ననుసరించి, విచారణ కమిటీకి ప్రజలు తగిన జవాబుచెప్పారు. సూర్యాపేట తాలూకా గ్రామాలకు విచారణ కమిటీ రాగానే, ప్రతి గ్రామంలో నల్లజెండాలు ఎత్తారు. "విచారణ కమిటీని బహిష్కరించాలి" అని గోడలకు కాగితాలు అంటించారు. పైన వివరించిన కోర్కెలను నినాదాలుగా పలుకుతూ ప్రజలు ఊరేగింపులు చేశారు. విచారణ కమిటీ బాలేముల, ఖురకచర్ల, పాత సూర్యాపేట, నెమ్మకల్లు, శింగారం గ్రామాలకు కూడా వచ్చింది, ఆంధ్ర మహాసభ సభ్యులు కమిటీని బహిష్కరించారు.

సంఘంపైన తప్పుడు సాక్ష్యాలు

ఇదే సమయం అనుకుని కొందరు ప్రజాపీడకులు తప్పుడు సాక్ష్యాలకు పూనుకున్నారు. పాత సూర్యాపేట దేశముఖు పేరు కుందూరు లక్ష్మీకాంతరావు. ఇతనికి 25 వేల ఎకరాలుంది, చాల సంవత్సరాలనుండి ప్రజల రక్తం పీల్చుతున్నాడు. తన తొత్తులను కొందరిని ప్రోగుచేసి సంఘానికి వ్యతిరేకంగా అభూతకల్పనలు సాగించాడు. ఇతగాడి ఏజంటు ఇలా సాక్ష్యమిచ్చాడు:

"మనకు స్వరాజ్యంవస్తుంది. మనమే రాజ్యమేలుతాం, తహశీల్దార్, తాలూక్‌దార్ పదవులు మనకే వస్తాయి. పడి పెలలతో రిజర్వును కొడితే ఓడిపోతారు." అని సంఘం చెప్పిందని అభూతకల్పనలు కల్పించాడు. ఇంకా భూములిప్పిస్తామనీ లెవీధాన్యం ఇచ్చుకోకుండా చేస్తామన్నారని, పంచదార, కిరోసిన్, బట్టలిప్పిస్తామని చెప్పినట్టునూ, అందుకై సంఘంలో చేరినట్లునూ కథ అల్లాడు.

కాంగ్రెస్ ప్రచారకులు కల్పించిన భ్రమలు

విచారణ కమిటీవచ్చి అంతా చేసి పెడుతుందని కొందరు కాంగ్రెస్ ప్రచారకులు శింగారం గ్రామాల్లో భ్రమలు కల్పించారు. వారు విచారణ కమిటీ ముందు తమపై విధించబడిన "సాముదాయిక జరిమానాలను" రద్దుచేయాలని కోరారు, "ఈ విషయమై మేము ఏమీ చేయలేము" అనికమిటీవారు జవాబిచ్చారు. "లెవీధాన్యం(గల్లో),పండినా పండకపోయినా బలవంతంగా వసూలుచేస్తున్నారు" అని చెప్పారు ప్రజలు. "అలా ఇచ్చు కోవడం తప్పదు" అని జవాబు. ఇలాగే, కాంగ్రెస్ వాదులు ప్రజలచే పెట్టించిన దరఖాస్తులలో ఏఒక్కదానికీ ఈబూటకపు విచారణకమిటీ సమాధానం ఈయలేదు. జన్నారెడ్డి ప్రతాపరెడ్డి (దేశముఖు) భూములను ఆక్రమించుకొన్నాడనీ, తిరిగి తమకు ఇప్పించాలనీ రైతులు కోరారు. కాని వాటికి కమిటీ జవాబు చెప్పలేదు.

విచారణ కమిటీతోనే అంతా జరిగిపోతుందని భ్రమలు కల్పించిన కాంగ్రెస్ ప్రచారకుల ధోరణిని ప్రజలు అర్థంచేసుకొన్నారు.

హుజూర్ నగర్ తాలూకాలో

చందుపట్ల గ్రామానికి విచారణకమిటీ వచ్చేసరికి ప్రజలు ఇండ్లపైన నల్లజెండాలను ప్రదర్శించారు. "బూటకపు విచారణ కమిటీని బహిష్కరించండి!" అన్న కరపత్రాలు గ్రామం నిండా పంచిపెట్టబడినాయి. పెత్తందార్లకు వణుకు పుట్టింది. కొన్నిజండాలను కరపత్రాలను ప్రోగుచేసి విచారణ కమిటీముందు కుప్పవేశారు. ప్రజలెవ్వరూ కమిటీముందు వచ్చి ఏమీ చెప్పుకోలేదు. గ్రామపెత్తందార్ల ఏజంట్లుమాత్రం సాక్ష్యం ఇచ్చారు. మల్లారెడ్డిగూడెం గ్రామ పెత్తందారు తొత్తుఅయిన కాకునూరు ముత్తయ్య మాత్రం ఇలా వాఙ్మూలం ఇచ్చాడు. "సంఘం పెట్టుకొన్నది మేంకాదు. మా కుర్రవాళ్ళు" అనిచెప్పాడు. దీనికి ప్రజలంతా అసహ్యించు కున్నారు. అతని కొడుకులే అతన్ని మందలించారు. వడ్ల పావయ్య అనే ఆయనతోగూడ ప్రజలకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇప్పించాలని మల్లారెడ్డిగూడెం గ్రామాధికారులు ప్రయత్నించారు. కానిఅతడు యదార్థమే చెప్పాడు. "గ్రామాధికార్లు, ప్రభుత్వాధికార్లు విపరీతంగా లంచాలు తింటారు" అని చెప్పాడు. కమిటీవారు "మీరు కత్తులు తుపాకులు ఉపయోగించారటగా" అని ప్రశ్నించారు. అందుకు పావయ్య ఇలా సమాధానం చెప్పాడు. "మేమే తుపాకులు కాలిస్తే మాగ్రామస్తులు అర్గురు చావాలిసిన పనేమిటి? విచ్చలవిడిగా మిలిటరీ కాల్పులు కాల్చింది. మా యింటి గోడకుకూడా రంధ్రం పడింది." ఇంకా రంధ్రం అలాగేవుంటే వెంటనే పూడ్చివేయవలసిందని విచారణ కమిటీవారు మహాదొడ్డ సలహానిచ్చారు;

స్త్రీలు కార్లకు అడ్డం పడ్డారు

ఇంకా మల్లారెడ్డిగూడెం ప్రజలు 21 మంది జైలులో వున్నారు. "మీరు సాక్ష్యం చెప్పండి. మీవాళ్ళను వదలిపెడతారు."అని పెత్తందార్లు వారి భార్యలను తల్లులను మోసగించారు. కాని విచారణకమిటీవారు, వారి విడుదల సంగతే ఎత్తకుండా మోటార్లెక్కారు. "మావాళ్ళ సంగతి ఏమిటి? ఎందుకు జైలులో పెట్టారు? వదలిపెట్టండి"అని స్త్రీలు కార్లకు అడ్డం పడ్డారు. బంట్రోతులచేత వాళ్ళను లాగిపారవేసి, విచారణకమిటీవారు, "అవని మాదికాదు" అంటూ వెళ్ళిపోయారు.

ఈ బూటకపు విచారణతో ప్రజలకు ముఖం మొత్తిపోయింది. "ఇలాంటి కమిటీ వస్తుందని మొదలే మేము అనుకోలేదు. మోసపోయ్యాము, మనవాండ్లు కరపత్రాలలో చెప్పినదంతా జరిగింది, సంఘంవారు చెప్పినా వినకుండాపోతిమే" అని పశ్చాత్తాపం పొందారు.

గుర్రం గుడ్డిదైనా దాణాకు తక్కువలేదు

గుర్రం గుడ్డిదైనా దాణాకు తక్కువలేదనే సామెత ఈ విచారణ కమిటీకి అన్వయించుతుంది. విచారణ కమిటీ రాకకు పెద్ద [illegible] హుజూర్‌నగర్ నుండి మల్లారెడ్డిగూడెం వరకు 11 మైళ్ళు [illegible] ఇరుప్రక్కలా [illegible] చారు. ఫిబ్రవరి 15 వ [illegible] వచ్చే గ్రామాలలో [illegible] అలికి ముగ్గులు పెట్టా[illegible] పోతే రు 10 లు జరిమానా [illegible] గ్రామాధికార్లు బెదిరించి [illegible] తమ గ్రామస్థుల [illegible] గొన్నందుకా ఈ వందనాలు [illegible] ప్రశ్నించారు. మల్లారెడ్డి[illegible] ఈ ఆజ్ఞలను లెక్కచేయ[illegible]

7 వ తేదీనుండి 15 [illegible] ఒక యకరం ప్రదేశంలో [illegible] దానికి చాకలివాండ్లను, [illegible] మంగలి, కుమ్మర్లను [illegible]తంగా వెట్టి చేయించారు. [illegible] మంది వచ్చినవాళ్ళకు [illegible] రోజులు తిండైనా పెట్టలేదు.

తర్వాత ఎన్నడో మల్లారెడ్డి[illegible] కారి అర్ధశేరు జొన్న [illegible] 13-14 వ తేదీలలో అది [illegible] "తిండి పెట్టమని" అడిగి[illegible] పెండ్లాల నమ్ముకొని [illegible] కారు కూతలు కూశాడు. [illegible] ప్రతి వారినీ ఏదో వంకతో [illegible] కొట్టాడు. చాలాగ్రామాలనుండి [illegible] సందిటికి జొన్నచొప్ప [illegible] తెప్పించారు. కొందరి రైతులను [illegible]రించి పాలు, పెరుగు కాజేశారు. [illegible] మంది పచారీ వరకు తెప్పించ[illegible] ఇంటికి 10 రూపాయల చందా [illegible] నెత్తిన రుద్దారు. 15 వ తేదీకి [illegible]నగర్‌లో 100 కోళ్ళు, మూడు గొర్రెలు, కోడిగ్రుడ్లు ఒక జల్లెడు, 5 బిందెల [illegible] బలవంతంగా కాజేశారు. బంట్రోతు గౌండ్లవారి ఇంటిపైబడి కల్లుతాగారు.

తెల్లవారేసరికి కరపత్రాలు

14 వ తేదీ తెల్లవారేసరికి, "విచారణ కమిటీని బహిష్కరించండి", "నిన్న వరకు గూండాల రాజ్యం, ఇవాళ మిలిటరీ రాజ్యం" మొదలగు కరపత్రాలు గ్రామపెత్తందార్ల పక్కలలోను, తహశీల్‌దార్ల కాంపులలోను, విచారణ కమిటీ కాంపులలోను వేయబడినాయి. విచారణ కమిటీ తెల్లమొగం వేసింది.

కడుపునిండా తిండి, వంటినిండా బట్ట, నిలువ నీడ, జీవించడానికి భృతి, ఇవ్వగల్గినదే ప్రజాబడ్జెట్

కాని ప్రకాశంగారి బడ్జెట్ ప్రజావసరాలను తీర్చడంలేదు

నిరంకుశోద్యోగులు తయారుచేసిన బడ్జెట్‌కు కాంగ్రెస్ మంత్రివర్గం తన ముద్రవేసింది

మద్రాసు అసెంబ్లీలో 1947-48 బడ్జెటును ప్రధాని ప్రకాశంగారు ఈనెల 1 వ తేదీన ప్రతిపాదించారు. కాంగ్రెసు మంత్రివర్గం యేర్పడ్డతరువాత యిది రెండో బడ్జెటు. ప్రజలదృష్ట్యా యీబడ్జెటు గతసంవత్సరం బడ్జెటుకంటె ఏమాత్రం మెరుగుగాదు. నేటి ప్రజల అవసరాలను గుర్తించి తయారుచేసిన బడ్జెటుకాదు. నిరంకుశ ప్రభుత్వ యంత్రాన్ని సాగించేందుకు నిరంకుశోద్యోగుల పథకాలను అనుసరించి తయారుచేసిన బడ్జెటేయిది.

గత సంవత్సరం జూలై నెలలో కాంగ్రెసు మంత్రివర్గం మొదటి బడ్జెటును ప్రతిపాదించింది. కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడేదానికి ముందున్న అడ్వైజర్లచే ఆ బడ్జెటు తయారు చేయబడింది. స్వల్పమార్పులతో ఆ బడ్జెటునే ప్రకాశంగారు శాసనసభ్యులచేత ఆమోదింప జేయించారు. అడ్వైజర్ల అడుగుజాడల్లోనే ప్రకాశం మంత్రివర్గం నడిచింది. తగినవ్యవధి లేదనే సాకుచెప్పుకొని తప్పుకోడానికి అపుడు ప్రకాశంగారు ప్రయత్నించారు. కాని ఇప్పుడూ అదేసాకు చెప్పడానికి వీలులేదు. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలోని వాగ్దానాలను అనుసరించి తగిన పారిశ్రామిక వ్యవసాయిక ప్రజోపకర పథకాలను అమలు పరచేందుకు ప్రజా బడ్జెటును తయారుచేయడానికి తగినంత వ్యవధి వుంది. కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడి 10 మాసాలకు పైగా దాటింది. ప్రజలు పదేపదే నెత్తిననోరుపెట్టుకొని తమ అవసరాలను, కోర్కెలనుగూర్చి మొత్తుకుంటున్నారు. అయినా కాంగ్రెసు మంత్రివర్గం వీటన్నిటిని పెడచెవినిబెట్టి నిరంకుశ ప్రభుత్వోద్యోగులు తయారుచేసిన బడ్జెటును ఆమోదించి దాన్ని శాసనసభలో ప్రతిపాదించింది.

1947-48 సంవత్సరంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 48 కోట్ల 24 లక్షల వేలు. ఇందులో, ప్రభుత్వం తల...

నేటి ప్రజల అవసరాలు

తిండికరువు తీవ్రంగానే ఉంటుంది

(మా ఆర్థిక విలేఖరి)

ఈ బడ్జెటులోని ముఖ్యాంశాలు:

నీటివసతులు నామమాత్రంగానే వున్నాయి

కరువు నివారణకు దూరదృష్టితో తగిన ఏర్పాట్లు చేయలేదు

విద్య, ఆరోగ్యం మొదలగు ప్రజోపకార్యాలపై నిర్లక్ష్యం

బావుల నిర్మాణంకొరకు ఒకటిన్నర కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి ఉద్దేశించడం మినహా అధికాహారోత్పత్తి విషయంలో నూతనపంథా ఏమీలేదు. వ్యవసాయశాఖ డైరెక్టరు ఒకప్రణాళికను తయారుచేశారు. దాని ప్రకారం 5 ఏండ్ల...

ఇర్రిగేషను క్రింద యీ సంవత్సరం 4 కోట్ల 11 లక్షలు ఖర్చుపెట్టుతారు. ఈ మొత్తంలో దాదాపు 2½ కోట్లు...

...న్నారు. దాని ఫలితంగా కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో అనేకవేలఎకరాలకు ముంపుబాధతప్పుతుంది. కాని కాంగ్రెసు...

...వరలో తీసుకున్న అరిష్టదాయకమైన పంథానే కొనసాగిస్తారట. ప్రకాశంగారు రాష్ట్రవ్యాపితంగా ప్రజలెంత ఆందోళన...

హరిజనోద్ధరణ, ... వగైరా ప్రజోప... తగిన ఏర్పాట్లు...

నీటివసతులు నామమాత్రం

...ఒక రూపంలో ప్రతి సంవత్సరం రావడానికి కారణం అచ్చటిభూమివిస్తారమైనది గావడంవలన గాదు. తగిన నీటివసతులుంచే రాజనాలుపండే రతనాల భూములున్నాయి. రాయలసీమలో గండికోట, సంగమేశ్వరం బావినేగడ్డ ప్రాజెక్టులు, నిర్మాణంజేస్తే పుష్కలంగా నీరు లభిస్తుంది. కాని యీ ముఖ్య ఇరిగేషను స్కీములను బుట్టలో పెట్టింది. సాగుచెరువులన్నిటిని బాగు చేయాల్సిన అవసరంవుంది. చిన్న చిన్న వాగుల నీరు వృధాపోకుండా అనేకమైనరుప్రాజెక్టులు నిర్మించాలి. ఈ విధంగా మేజరు, మైనరుప్రాజెక్టులను సత్వరంగా నిర్మించడానికి పూనుకున్నప్పుడే రాయలసీమ ప్రాంతాలనుండి కరువురాక్షసిని పారదోలగలుగుతాం. ముఖ్యమైన మేజరు...

...హెచ్చుతుంది. కాని తుండు తుపాకి ఎగరగొట్టినట్లు పంటల అమ్మకానికి బోనసులుయివ్వడం మానడమేగాకుండా పంటలు అధికం పండించి, తక్కువ కాలం పంటలువేసి ఆహార కొరతను తొలగించిన వాళ్ళకు గూడ సహాయం చేయడం మానేస్తున్నారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి యిది చక్కని ఉదాహరణ.

కరువునివారణకు గత సం॥రం కోటి రూపాయిలు ప్రత్యేకించారు. కాని యీ ఏడు నామమాత్రంగా 25 వేలు ఏర్పాటు చేసారు. కరువు ఇంకా తీవ్రంగా వున్న సంగతి అందరికి తెలిసిన విషయమే. అయినా కరువుబాధితుల సహాయార్థం తగిన యేర్పాట్లు లేకుండా వుండడం దూరదృష్టి అనిపించుకోదు. కరువుబాధి...

జీవితావసరవస్తువుల కరువు

తొలగదు

...త్వము పూనుకోవడంలేదు.

ప్రజోపయోగకార్యాలను నిర్లక్ష్యం చేస్తున్నారు

విద్య, ఆరోగ్యం, రోడ్ల నిర్మాణాలు

...రీతంగా అలుముకుంటున్న విషయ... గూడ కాంగ్రెసు మంత్రులు గమ... వట్లుంది.

(మిగతా 8 వ పేజీలో)

1947-48 బడ్జెట్ అంచనా

(లక్షల రూపాయలలో)

	రివైజ్డు అంచనా 1946-47	బడ్జెట్ అంచనా 1947-48	(—) తగ్గు... (+) ఎక్కు...
రెవిన్యూ—			
మామూలు	51,71.52	48,24.38	[illegible]
రెవెన్యూ రిజర్వునిధినుంచి	8,26.00	1,49.00	[illegible]
మొత్తం ఆదాయం	59,97.52	49,73.38	[illegible]
ఖర్చులు—			
రెవిన్యూ (1) యుద్ధానంతర ప్రణాళికల ఖర్చులుకాక, ప్రభుత్వవాణిజ్యసంస్థలుకాక	47,04.55	36,44.99	—10,[illegible]
(2) యుద్ధానంతర ప్రణాళికలకు	3,91.22	7,20.75	+[illegible]
(3) ప్రభుత్వవాణిజ్యసంస్థలకు	9,01.36	6,07.07	—[illegible]
మిగులు	.39	.57	+[illegible]

నిర్బంధయంత్రాన్ని బలపరిచారు

పన్నుల భారం తగ్గలేదు

(7 వ పేజీ తరువాయి)

గ్రామపునర్నిర్మాణం, హరిజనోద్ధరణ కార్యాలకు యీ సంవత్సరం ఏమీ ప్రత్యేకించలేదు. గత సంవత్సరం వీటికొరకు ప్రత్యేకించిన 4 కోట్లలో 3 కోట్ల 50 లక్షలు ఖర్చు గాకుండా మిగిలిపోయివుంది. గాబట్టి యీ కార్యాలకు అవసరం కనిపించలేదుగాబోలు మన మంత్రులకు. ఈనాడు హరిజనులకు ప్రస్తుతమున్న నరకకూపాలను వదిలించి నివాసయోగ్యమైన యిండ్లు కట్టించడానికి యెంతోవిధ డబ్బు అవసరం. ఒకప్రక్క యిండ్లు కట్టుకోడానికి అప్లికేషన్లు పెడితే నిరంకుశవుద్యోగులు నిరాకరిస్తున్నారు. మరొకప్రక్క హరిజనవిధి ఖర్చుకాలేదని, యింకా పైవిధి అనవసరమంటున్నారు. దీనికన్నా ఘోరం మరేమీలేదు. ప్రతి హరిజనకుటుంబానికి నివాసయోగ్యమైన యిల్లు ఉచితంగా యేర్పరచడానికి 10 కోట్లయినా చాలదు. దీన్ని గమనించకుండా గత సంవత్సరం ప్రత్యేకించిన మొత్తం, ఖర్చుకాలేదు గాబట్టి యీ సంవత్సరం అదనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదనే వాదన చాల విచిత్రంగా వుంది.

నిర్బంధ యంత్రాన్ని బలపర్చారు

జైళ్ళు, పోలీసుశాఖల నిర్వహణకు మాత్రం గత సంవత్సరంకంటే హెచ్చు ఖర్చుచేసి నిర్బంధ యంత్రాన్ని కాంగ్రెసు మంత్రివర్గం బలపర్చింది. గత సంవత్సరం పోలీసుశాఖకు ఖర్చు పెట్టింది 3 కోట్ల 81 లక్షల 78 వేలు. ఈ సంవత్సరం 3 కోట్ల 98 లక్షల 74 వేలు ఖర్చు పెట్టబోతున్నారు. అంటే గత సంవత్సరంకన్నా దాదాపు 17 లక్షలు అదనముగా ప్రత్యేకించారన్నమాట. ఇదేవిధంగా జైళ్ళ శాఖకు గత సంవత్సరం 68 లక్షలు ఖర్చుచేస్తే యీ సంవత్సరం 68½ లక్షలు ఖర్చు పెట్టబోతున్నారు. ఖైదీల సౌకర్యాలనిమిత్తం యీ అదనపు ఖర్చు చేస్తున్నారనుకుంటారేమో! అదేమీగాదు. ఒక్క ఖైదీకిగూడ గత సంవత్సరం కంటె ఖైదీల కొరకు ఎక్కువఖర్చుపెట్టబోవడంలేదు. జైళ్ళను నిరంకుశంగా పరిపాలించడానికి అదనపు ఉద్యోగవర్గాన్ని పెట్టడానికే హెచ్చు వుపయోగిస్తారు.

పోలీసు శాఖకై ఖర్చుపెట్టే మొత్తం చూస్తే యిదికాంగ్రెసుమంత్రులు తయారుచేయాల్సిన బడ్జెట్టేనా అనిపించుతుంది.

గతసంవత్సరం పోలీసులకు నూతన ఆయుధాలు యివ్వడానికి, ప్రజాఉద్యమాలను అణచడానికి నూతన పోలీసు స్టేషన్లు పెట్టడానికి బడ్జెటులో దాదాపు 10 లక్షలవరకు అదనంగా ప్రత్యేకించారు. ఘోరమైన హింసాకాండకు పేరెన్నికగన్న మలబారు స్పెషల్ పోలీసుదళాన్ని రద్దుచేయకుండా అట్టేపెట్టారు. తత్ఫలితంగా గత 10 మాసాలమంది పోలీసు దౌర్జన్యాలు మితిమీరిపోయాయి. ప్రజలప్రాణాలతో పోలీసు ఉద్యోగులు చెలగాటలాడుతున్నారు. గోదావరి, చిత్తూరు, మధుర పట్టణాలలో కక్కూర్ గ్రామాలలోను మలబారు స్పెషల్ పోలీసులు చేసే దురంతాలు చెప్పనలవిగాదు. సామాన్య పౌరసత్వ హక్కులన్నీ మంటగలసిపోయాయి.

అయినా ప్రకాశం మంత్రివర్గం పోలీసు నిర్బంధ యంత్రాన్ని బలపర్చడానికి ప్రజలు రక్తాన్నిపోసి కడుతున్న శిస్తు డబ్బులను దుర్వ్యయం గావిస్తున్నది. ప్రజలకు కడుపునిండా కూడుపెట్టడానికి, ఒంటినిండా బట్టనివ్వడానికి, అంటువ్యాధులనుండి రక్షించడానికి, చిన్నచిన్న ఉద్యోగులకు జీవనభృతులు యివ్వడానికి ప్రకాశంగారికి డబ్బు కనపడలేదు. ప్రజలపై హత్యాకాండ గావించడానికి నిర్బంధయంత్రాన్ని బలపర్చుటకు డబ్బు లభిస్తుంది. కాంగ్రెసు మంత్రివర్గం ఇలాంటి ప్రజావ్యతిరేక బడ్జెటును తయారుచేసినందులకు నిజంగా తలవంచుకోవాలి.

సి. ఐ. డి. శాఖకు రెట్టింపుఖర్చు

గత సంవత్సరంకంటె సి. ఐ. డి. శాఖకు దాదాపు రెట్టింపుఖర్చు పెడతారట. గత సంవత్సరం 5½ లక్షలు అయితే యీసంవత్సరం 9 లక్షల 60 వేలు ఖర్చు చేస్తారు. అంటే ప్రజాసేవకులను యికముందు వేటాడ్డానికి కాబోలు ఇదంతా, జీవిత వస్తువుల ధరలన్నీ పెరగడంతో ప్రజలవలెనే సామాన్య పోలీసులుగూడ జీవితం గడుపుకోలేక బాధపడుతున్నారు. జీవనం గూడ గడుపుకోడానికి చాలని తక్కువ జీతాలను పెంచమని పోలీసులు ఆందోళన చేయడం సహజమే. అలాంటి వాళ్ళకు జీతాలుపెంచడానికి, డబ్బుఖర్చుపెట్టడానికి కాంగ్రెసు మంత్రివర్గం పూనుకుంటే యెవరూ ఆక్షేపించరు. కాని కాంగ్రెసు మంత్రులు అదేమీ చేయలేదు. ప్రజలను మాడ్చడానికి పాతవాటిస్థానే అధునిక ఉపాయలను పోలీసులకు యివ్వడానికి, అదనపు పోలీసు స్టేషన్లు పెట్టడానికి, ప్రజా సేవకులను వెంటాడే సి. ఐ. డి. లను అధికం చేయడానికి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే మలబారు స్పెషల్ పోలీసు దళాన్ని రద్దుచేయకుండ మేపడానికి ప్రజల డబ్బుఖర్చుపెడుతున్నారు. కాంగ్రెసు మంత్రులు తాము జైళ్ళలో వున్నప్పుడు సామ్రాజ్యవాద వుద్యోగులు యిచ్చిన సౌకర్యాలన్నా యిప్పుడు ఆర్డినెన్సు క్రిందఅరెస్టు చేయబడ్డ డెటిన్యూలకు యివ్వమని అడుగుతున్నాం. ఇందుకు అదనంగా ఖర్చుఅయితే ఎవరూ అభ్యంతరపెట్టరు. కాని యిందుకుగాకుండా జైలర్ల నిరంకుశ పరిపాలనను బలపర్చడానికి డబ్బు ఖర్చు పెడుతూంది.

స్వాతంత్ర్యాభిలాషులైన వారందరూ నిర్బంధ తంత్రాన్ని యీ విధంగా కాంగ్రెసు మంత్రులు బలపర్చడాన్ని అసహ్యించుకుంటారు.

పన్నులభారం తగ్గలేదు

ప్రభుత్వ ఆదాయంలో అత్యధిక భాగం పేద ప్రజలనుండి పన్నులద్వారా గుంజబడుతోంది. భూమిశిస్తు, అమ్మకపు పన్ను, ఎక్సైజు డ్యూటీలవలనే ప్రభుత్వానికి హెచ్చు ఆదాయం వస్తోంది. ఈ పన్నులన్నీ పేద ప్రజాసామాన్యము మీద అధికంగా పడుతున్నాయి. ఈ భారం తొలగనంతకాలం పేదప్రజలపై మన్న పన్నులభారం తొలగదు.

భూమిశిస్తు విధానాన్ని మార్చడానికి గాని, పన్నుల రేట్లుతగ్గించడానికిగానిబడ్జెటులో యేమీ ఏర్పాటులేదు. ఆఖరుకు అవసరమయితే రిమిషన్సు యిచ్చేందుకు గూడ ప్రత్యేకించలేదు. భూమిశిస్తు విధానాన్ని మార్చేందుకు విచారణ గావించడానికి ఒక ఉద్యోగిని నియమించామని తప్ప ప్రధాని తన బడ్జెటు వుపన్యాసంలో యీ విషయమై అదనంగా ఏమీ చెప్పలేదు. కుటుంబపోషణకు చాలని ఆదాయమొచ్చే భూమిమాత్రం గల రైతులే మన రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు వున్నారు. ఇలాంటి పేద రైతాంగానికి పన్నులను పూర్తిగా మాఫీచేయాలని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోగూడ చెప్పబడింది. అయినా కాంగ్రెసు మంత్రివర్గం మొదటి బడ్జెటులోనే గాకుండా, యీ బడ్జెటులోగూడ ఏమీ ఏర్పాటు చేయలేదు. ఇతరవిధాల తగ్గే ఆదాయం లోటు భర్తీచేసుకొనే ఉద్దేశ్యంతోమాత్రం వ్యవసాయ ఆదాయాలపై పన్నును విధిస్తున్నారు గాని, పేదరైతులకు శిస్తుభారం తొలగించడానికిగాదు. వెంటూ, కుంటా వున్న పేదరైతులు సహితం భూమిశిస్తును యథాప్రకారంగా యిచ్చుకోవాల్సిందే.

అమ్మకపు పన్ను ప్రభుత్వం పేరుకు వర్తకులనుండి వసూలుచేస్తున్నా వాస్తవానికి వస్తువులుకొనే ప్రజలే చెల్లిస్తున్నారు. వర్తకులుమాత్రం అధికలాభములుగుంజుతూ పన్నుపడకుండ తప్పించుకుంటున్నారు. అమ్మకపు పన్నును పూర్తిగా రద్దుచేసి లాభాలపన్నును ప్రవేశపెట్టినప్పుడే ప్రజలపై పన్నుభారం తగ్గుతుంది. ప్రభుత్వానికిగూడ అమ్మకపుపన్ను కంటె అధికంగానే ఆదాయం వస్తుంది.

కేంద్రప్రభుత్వం బడ్జెటులో ప్రతిపాదించినట్లుగా లక్షరూపాయలు లాభం మిగల్చడంగూడ సరియైనదిగాదు. అంతకంటెగూడ చాల తక్కువ లాభం మిగిలేట్లు పన్ను విధించాలి.

వినోదాలపై పన్ను హెచ్చింపు మరీ ఘోరంగా వుంది. పగలల్లా కష్టించే పాటకజనంకు యీనాడు సినిమా వగైరా వినోదాలు కొంతవరకు తాత్కాలికంగా నైనా తమ బాధలను మరిపించి ఆనందాన్ని కలగజేయడానికి వుపయోగపడుతున్నాయి. ప్రభుత్వం తలపెట్టిన వినోదాల పన్నులతో పాటకజనానికి వినోదాలు చూడడం ఇకముందు ఆర్థికంగా భారమౌతాయి. వినోదాల పన్ను పేద ప్రజల ఆనందాన్ని హరిస్తుందంటే అతిశయోక్తి యేమీగాదు. అందుచేత యీ పన్ను హెచ్చించే ప్రభుత్వ తలంపును విడనాడాలి.

గౌడజనులకు వృత్తులు కల్పించాలి

మద్యనిషేధం పెట్టడం వలన ప్రజలకు కొంత మేలుకలిగేమాట వాస్తవమే కల్లుగీతపైనే తమ భుక్తికి ఆధారపడ్డ గౌడ మహాజనులు లక్షలాది వున్నారు. మద్యపాన నిషేధంతో వీరందరూ మరే వృత్తిలేక అల్లాడి పోతారు. వీరికిగూడ మరేదైనా వృత్తి కల్పించడమో లేక తాటితోపులనుండి బెల్లంవుత్పత్తి చేయడం, స్పిరిట్ తయారుచేయడం, పిప్పిరమెంట్లు తయారుచేయడం వగైరా ఏర్పాట్లు చేయడమో చేయాలి. గత బడ్జెటు వుపన్యాసంలో ప్రకాశంగారు మద్యపాన నిషేధంవల్ల వృత్తులు పోయినవారికి వేరేవృత్తులు కల్పించేందుకు కృషి చేస్తామని వగ్దానమిచ్చారు. వాగ్దానాన్ని నెరవేర్చకపోవడమే గాకుండా యింకో హానిగూడ కల్గించారు. తాటిచెట్లు గీతనుగూడ నిషేధించారు! బెల్లం వుత్పత్తి చేయరాదని ప్రకటన చేసారు. దీనితో గోడచుట్టు మీద రోకటిపోటు లాగైంది కల్లుగీతగీసేవాండ్రకు. ఇప్పుడైనా మద్యపాన నిషేధం ప్రవేశ పెట్టుచున్న 16 జిల్లాలలోని కల్లుగీతపైన ఆధారపడి గౌడ మహాజనుల జీవనంగూర్చి కాంగ్రెసు మంత్రివర్గం తీవ్రంగా ఆలోచించాలి.

పెట్రోలుపై పన్ను విధింపుగూడా కొంతవరకు ప్రజలపైనే పడుతుంది. ప్రయాణీకుల బస్సుచార్జీలు, లారీచార్జీలు ప్రభుత్వం తగినట్లుగా కంట్రోలుచేయకపోతే పెట్రోలుపైపన్ను హెచ్చింపు ప్రజలపైనే పడుతుంది. అందుచేత ప్రస్తుతపు బస్సు చార్జీలుగాని, లారీచార్జీలుగాని పెంచకుండా ప్రభుత్వం చూడాలి. రహదారి సౌకర్యాలను జాతీయం చేయడానికి ప్రభుత్వంఆలోచిస్తున్నట్లు ప్రకాశంగారు వెల్లడించారు సంతోషమే. కాని యీ బడ్జెటులో ఇందుకు చేసిన ఏర్పాటు చూస్తే ఆస్కీము యిప్పుడేమీ అమలులోకి వచ్చేదిగానట్లుగావుంది. ప్రస్తుతానికి మద్రాసులో కొన్ని బస్సులనుమాత్రం నడపడం, ఇతర ప్రాంతాలబస్సు, లారీ యజమానులతో సంప్రదింపులు సాగించడం మట్టుకు చేస్తారట.

ఈవిధంగా ప్రభుత్వం పన్నుల విధానముగూడ ప్రజలపై పన్నుభారం తొలగించేదిగాలేదు. ముఖ్య పరిశ్రమలను జాతీయకరం చేయడం, జమీందార్లపై, పెట్టుబడిదార్లు వగైరా ధనికులపై లాభాలపై అధిక పన్నులు వేయడంద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని యెన్నోరెట్లు పెంచవచ్చును. కాని ప్రభుత్వం ఆ పంథాను అనుసరించకుండా సామ్రాజ్యవాదులు పేదలనుండి పన్నుమగుంజే విధంగానే ప్రజా సామాన్యంనుండి పన్నులగుంజి ప్రభుత్వ ఆదాయాన్ని పరిపూర్చాలని చూస్తుంది.

ఈవిధంగా కాంగ్రెసు మంత్రివర్గం వ్యయం చేయడంలోనేమి, ఆదాయాన్ని చేకూర్చడంలోనేమి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యీ సంవత్సరం బడ్జెటును తయారుచేయలేదు. యుద్ధ ప్రకారంగా ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ యంత్రాన్ని సాగించడానికి తయారుచేసిన అంకెలకు కాంగ్రెసు మంత్రివర్గం రూపమిచ్చింది. ప్రభుత్వోద్యోగుల బడ్జెటుకు కాంగ్రెసుముద్ర వేయబడింది.

చరితనే మరిచావ, ఓ చిలుకా!

శ్రీ గంజాం అనంత లక్ష్మణాచార్యులు

చరితనే మరిచావ ఓ చిలుకా

పంజరంబున నీవు - బంధింపబడిగూడ
విక్కిరెక్కలు విప్పి - నీజాతివారిపై
    ఉరుకుతావేలనే ఓ చిలుకా ?—ఇంతలో
    చరితనే మరిచావ ఓ చిలుకా

యజమాని నీనోటికందించు గింజలే
బలమిచ్చునని మిడిసిపడి దూకుతావేల ?
    విషపూత మాత్రలే ఓ చిలుకా....అవి నిన్నె
    నాశనము చేస్తాయి ఓ చిలుకా

పంజరంబులోని బంగారుటూయలన్
ఊగుచును నీవారికున్న కష్టాలకై
    పరితపించవదేల ఓ చిలుకా ?—యజమాని
    వలలోను పడితివే ఓ చిలుకా

నీకున్న పౌరుషం - నీశక్తి యుక్తులు
బలపరచవే తల్లి—బంధనాల్ తెంచవే
    నీవారమే మేము ఓ చిలుకా—మా యండ
    నీకె బలమిస్తుంది ఓ చిలుకా

న్యాయంచూడండీ

శ్రీ బి. మల్లిఖార్జునరావు

న్యాయము చూడండీ !
    న్యాయము చూడండీమీరు -
కాలేపొట్టకు, కరకుకత్తులు
మండే గుండెకు, మరతుపాకులు ॥న్యా॥
దొంగవర్తకుడె, దొరయైయుండె
ప్రజాసేవకుడు బందిలోవుండె ॥న్యా॥
జమిందారులు, స్వేచ్ఛగనుండిరి
కూలిరైతులు, కుములుచునుండిరి ॥న్యా॥
అన్నదాతకే, అన్నములేదు
కూలికడుపుకూ, మడతకుడుములే ॥న్యా॥
పొట్టకు తిండీ, వంటికి బట్ట
పేదకు ఇల్లు, అడుగుతెతప్పట ॥న్యా॥
అరాచకం యిది, అణచాలంటూ
ప్రధానిగారు బయలుదేరిరీ ॥న్యా॥

ఎస్టేట్సులాండు రివిన్యూబిల్లు దాని ఫలితాలు

ముక్కామల నాగభూషణం

వెల 0—4—0

ప్రజాప్రభుత్వం వచ్చింది. జమీందారీ, ఈనాందార్లక్రింద నలిగిపోతున్న రైతాంగం తమకష్టాలు పోతాయని ఆశించింది. మద్రాసు మంత్రివర్గం పెట్టే ఎస్టేట్సు లాండు ఆక్టువల్ల రైతాంగం లాభపడుతుందా ? లాభపడేది ఎవరు ? తప్పక చదివి తెలుసుకోండి.

ప్రజాశక్తి, బెజవాడ.

స్వీకారం

స్వరాజ్య గేయములు

రచయిత: శ్రీ విశ్వనాధశాస్త్రిగారు

వెల: రు 0—6—0

★

హరిజన విజయము (బుఱ్ఱకథ)

రచయిత: కవికిశోర్ శ్రీ మునగపాటి విశ్వనాధశాస్త్రిగారు

వెల: రు 0—6—0

ఈ రెండు గ్రంథాలకూ, సుందరరాం అండ్ సన్సు, పబ్లిషర్సు, తెనాలి—అని వ్రాయాలి.

★

ప్రకృతి వైద్యము

ప్రచురణ: యోగాశ్రమము, మునలతోట (మోర్తోట) రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా.

గాంధీ శతకము

రచయిత: శ్రీ వల్లమూడి గోపాలకృష్ణయ్యగారు

వెల: రు 0—6—0

ప్రతులకు రచయిత పేర కపుతరము, కృష్ణాజిల్లా, అని వ్రాయాలి.

★

భారతదేశము ఆర్థికవ్యవహారములు

రచయిత: శ్రీ కోనాదుని పూర్ణ మల్లికార్జునుడు, యం. ఏ. బి. యల్.

ప్రతులకు: కళాపీఠం బెజవాడ

సమ్మెల నణచేటందుకు సేనలు

కార్మిక వ్యతిరేక చట్టాలు చేయడానికి కేంద్ర ప్రభుత్వపు ఆతురత

(మా విలేఖరి)

న్యూ ఢిల్లీ, మార్చి 6

తాత్కాలిక ప్రభుత్వానికి, సమ్మెల్ని నిషేధిస్తూ చేసిన బిల్లుతో సంతృప్తి కలగలేదు. నిన్నను 'కార్మికవర్గాన్ని వ్యతిరేకించేందుకై మరో శాసనం తయారుచేశారు. 'సాయుధ సైన్యాల (అత్యవసర చర్యల) చట్టాన్ని' నిన్నను మూడు రీడింగులు పూర్తిచేశారు. ప్రభుత్వము దేశానికి అవసరమని తలచిన పరిశ్రమలలో, సమ్మెవస్తే, దానిని విచ్ఛిన్నం చేయడానికి దొంగ కూలీల స్థానే సైనికులను ఉపయోగించేటందుకు ఈ చట్టం హక్కునిస్తోంది.

అటువంటి భయంకర చట్టాన్ని ప్రజాభిప్రాయానికి పంపనిదే ప్యాస్‌చేయరాదని మణిబెన్‌కారా, ఎన్. ఎమ్. జోషిగార్లు వ్యతిరేకించారు. సైన్యాలు దేశరక్షణకోసమే వుండాలిగాని, దొంగ కూలీలుగా పనిచేయడానికి కాదనివారు వాదించారు.

ఈ చట్టం అవసరం ఏముంది?

కాంగ్రెస్ ఎమ్. ఎల్. ఏ. ఎస్. ఎస్. నక్వాల్ యీబిల్లుమతీవ్రంగా ప్రతిఘటించారు.

"సమ్మెలకోసం సైన్యాలను తెచ్చేలా కనిపిస్తోంది. ఈవేళ దేశంలో యుద్ధ పరిస్థితులున్నాయా ? దేశరక్షణ చట్టం యొక్క నిబంధనలను మనం ఎందుకు అనుసరించాలి ? దేశరక్షణ చట్టంమన హృదయాలను ఎంతోవేధించింది. దాని అనుకరణ అంత శుభకరంకాదు. ప్రజల ఎదుర్కోలును అణచడానికి అధికారవర్గం చేసిన చట్టాలివి. దానిని మనం నిర్మూలించాలేగాని, పునరుద్ధరించరాదు. ఈ అసెంబ్లీలోవున్న సభ్యులలో చాలా మంది ఆచట్టంయొక్క దుర్ణయాలను అనుభవించిన వారే. ఇది ఇప్పుడెందుకు అవసరమయిందో చెప్పండి ? అదే నాకు పట్టుకున్న ఆలోచన. మనసేనలు పరాయి దేశాన్ని ఆక్రమించివున్న సేనల మల్లే వ్యవహరించరాదు. మనం అంగీకరించ నివ్వండి, అంగీకరించకపోని వాండి సమ్మెలు తప్పవు. వాటిని అధికార వర్గంవారి పద్ధతులతో అణచడానికి ప్రయత్నించదు. ఈ పద్ధతి నాకు నచ్చలేదు."

ఆయన వుపన్యాసానికి పెద్ద పెద్ద కాంగ్రెసు నాయకులు ఎర్రబారి చూడడం మొదలు పెట్టారు కొంతసేపు వుపన్యసించాక నక్వాల్ ఆచూపులు గమనించారు. తర్వాత వుపన్యాసం సాగించడానికి ధైర్యం చాలిందికాదు. భయపడ్డారు. "కాని, మనం దీనిని చట్టం చేయకతప్పదు. ఇప్పుడున్న ప్రభుత్వం వరకానికి తీసుకెడతావన్నా 'ఊ' అనడానికే మనం ఇక్కడ కూర్చున్నాం." అని ఆయన తన వుపన్యాసం ముగించి కూర్చున్నారు.

నిశేషాధికారాలకోసం ఎగబడుతూ వున్నారు

తర్వాత ఎన్. ఎమ్. జోషి చట్టాన్ని దుయ్యబట్టారు.

"ప్రభుత్వం దేశరక్షణచట్టం నమూనామీద వరసన బిల్లులు చేసుకుపోవడం, అలాచేయడంలో చూపుతూన్న హడావిడి చూస్తే మార్చి నెలాఖరుకు దేశరక్షణ చట్టం అధికారం ముగిసిపోయేలోపు అందులోని నిబంధనలన్నీ వేరు వేరు చట్ట రూపంలో శాశ్వతంచేసేటం [illegible] నయతిస్తూ కనబడుతూంది ఈపద్ధతిచూస్తేప్రజాభిమానంతో పరిపాలనసాగించలేమనివిపరీతాధికారాల కోసం ఎగబడుతున్నట్లు కనబడుతూంది. యుద్ధం ముగిసింది. దేశరక్షణ చట్టంలోని నిబంధనలన్నీ ప్రభుత్వానికి ఇంకా కావాలా ? యుద్ధానికి పూర్వం 1939 లో సంఘానికి లేని ప్రమాదం 1947 లో కొత్తగా ఏం వచ్చింది. యుద్ధానంతరం వచ్చిన అసంతృప్తివున్నదంటారా ? తెలివైన ప్రభుత్వం ప్రజలను శాంతబరచాలిగాని. రెచ్చగొట్టకూడదు. మీరు చేస్తూన్న పనులు ప్రజలను శాంతపరచలేవు. అణచివేయనూలేవు. కేవలం అధికారవర్గంయొక్క సహాయంతోనే పరిపాలనచేసే ప్రభుత్వం ఇటువంటి శాసనాలు చేసిందంటే అర్థం వుంది. ప్రజా ప్రభుత్వం ఈ తీవ్ర చర్యలను ఎందుకు తీసుకోవాలో అర్థంకాదు. మీరిది సంధియుగం అనివేయవచ్చును. కాని సంధియుగంలో నిర్బంధచర్యలు, సైనిక చర్యలుగాదు చేయవలసినది. ప్రజలలో విశ్వాసం కలిగించాలి.

"బాగా ప్రమాద పరిస్థితులేర్పడితే ఇప్పుడున్న చట్టాలే, సైనిక ప్రయోగానికి అధికారం ఇస్తున్నాయి. అటువంటి ప్రమాదంలేకపోయినా కేవలంసమ్మెలను అణచివేసేటందుకై సైన్యాలను ఉపయోగించాలనుకుంటున్నారు. కార్మికులలోంచి వచ్చినవారే సైనికులుకూడా. వారిని కార్మికులపై పురిగొల్పి కార్మికులలో చీలికలు, కలహాలు తెచ్చిపెట్టేటందుకు ప్రయత్నిస్తున్నారు. సమాజావసర పరిశ్రమలన్నింటినీ ప్రభుత్వ స్వాధీనం చేసుకొనండి. కార్మికులకు న్యాయమైన వేతనాలివ్వండి. సైన్యాలను పంపే అవసరం అప్పుడు పోతుంది. సైన్యాలతో నిమిత్తంలేకుండా ఈ సమస్యలను సర్దుబాటుచేసే విధానం తాత్కాలికప్రభుత్వం నేర్చుకోవాలి."

లీగ్ సభ్యుని ఉత్సాహం

ముస్లింలీగ్ సభ్యుడు తమీజుద్దీన్ ఖ్వాజా బిల్లును సమర్థించి నక్వాల్‌వంటి కాంగ్రెస్‌వాది జోషిని బలపరచడం హాస్యాస్పదం అని విచారించాడు!

బలములేని ప్రభుత్వాన్ని తన్ని తగిలివేయాలి

తర్వాత గాడ్గిల్, పటేల్, జగజీవనరామ్‌లు సంప్రదించుకొన్నారు. గాడ్గిల్ జోషికి సమాధానం ఇవ్వడానికిలేచాడు.

"అధికారంలోవున్న వారెప్పుడూ తటస్థులుగానే వుంటారు. ఈనాటి ప్రభుత్వం అధికారాలు సంపాదించుకోవడం అంటే జోషి ఏల అనుమానించాలో తెలియడంలేదు. వయసు మళ్ళిన పెళ్లాన్ని, బలంలేని ప్రభుత్వాన్ని తన్ని తగిలెయ్యాలి. ప్రభుత్వం అధికారంనిర్వహించగలగాలి. లేకుంటే ఒక దండం పెట్టి వదిలిపోవాలి. మాటిమాటికీ సేనల్ని పంపడం, కాల్పులు నడపడం. కోర్టులకు ఎక్కడం సాగిస్తే ప్రభుత్వం నడిచినట్లే. ఈబిల్లును ఒక్కక్షణంకూడా ఆలస్యం చేయకుండా ప్యాసుచేయాలి."

జోషి సవరణలు

దానిపై జోషి రెండు సవరణలు తెచ్చారు. ప్రాణనష్టం కలుగుతుందనే పరిస్థితులలోతప్ప సైన్యాలను ఉపయోగించరాదని ఒక సవరణ, దీనివలన బిల్లుయొక్క ఉదేశమే పోతుందని ప్రభుత్వము సవరణను నిరాకరించింది. సైన్యాలను ఉపయోగిస్తూ చేసేప్రకటనయొక్క జీవితకాలం ఒక్కనెలమాత్రమే వుండాలని జోషి రెండవసవరణ. దీనికి ప్రభుత్వము తరపున మరోసవరణ, చేర్చారు. నెలకుమించని కాలం చొప్పున ఆ గడువును పెంచుకొనవచ్చునని ప్రభుత్వం చేర్చి. ఈరెండవ సవరణను ప్రభుత్వం అంగీకరించింది. అంటే ప్రభుత్వం ఈ ప్రకటనకు ప్రతినెలా కొత్తప్రాణంపోస్తూ సైనిక ప్రయోగాన్ని యెంతకాలమైనా సాగించవచ్చునన్నమాట.

బిల్లును కార్మికసభ్యులు మణిబెన్ కారా: ఎన్. ఎమ్. జోషిగార్లు మాత్రమే వ్యతిరేకించారు. కాంగ్రెసు - లీగుల బలముతో బిల్లుచట్టం చేయబడింది. ఈ బిల్లు ప్యాసుచేయడానికి ప్రభుత్వం చూపిన హడావిడిచూస్తే అంతకుముందు తాము చట్టం చేసిన (సమ్మెనునిషేధించే) పారిశ్రామిక తగాదాలబిల్లు నిరుపయోగము అవుతుందని గ్రహించినట్లు కనబడుతుంది. సైనిక ప్రయోగాధికారాలనిచ్చే ఈ రెండవ బిల్లుకు చూపిన తొందర చూస్తే, త్వరలోనే బహుశామార్చి 18వ తేదీనే (పారిశ్రామిక తగాదాలబిల్లుకు అసమ్మతి తెలిపేందుకై అఖిల భారత ట్రేడుయూనియను కాంగ్రెసు ఆ తేదీని నిర్ణయించింది.) అమలులోకి తేవడానికి ఆలోచిస్తున్నట్లు తోస్తూంది.

పేదకుటుంబ నిర్వహణే స్త్రీలకు దుర్భరమౌతూంది

కాంగ్రెస్ మంత్రివర్గం ఏంచేస్తున్నట్లు?

పొయ్యి వెలిగించుకునేందుకు అగ్గిపుల్ల పుట్టదు!
కూరలోకి వేరుశనగ నూనె కరువు!
కొబ్బరి నూనె లేక తల భారం!
పొట్టనిండా తినడానికి బియ్యం చాలవు!
వంటినిండా కట్టడానికి బట్ట చాలదు!

ఆరు సంవత్సరాల యుద్ధకాలంలో ప్రజలు అనేక బాధలకు గురి అయ్యారు. అందులో స్త్రీలు అనేక అవమానాల పాల్పడ్డారు. దేశమంతా కరువుతో అలమటించిపోయింది. బెంగాలులో యీ కరువురాక్షసి బాధకు తాళలేక అనేక మంది స్త్రీలు తమ శీలాన్ని బలి యివ్వాలసివచ్చింది. కరువుమూలంగా యిన్ని పాలు దొరకక పసిపాపల స్థితి తల్లి భరించలేక, మాతృప్రేమను కూడా కోల్పోయి రోడ్లవెంట వదలిపెట్టుట, ఆత్మహత్యలు చేసుకొనుట మొదలగు ఘటనలెన్నో జరిగాయి. మనరాష్ట్రంలో కూడా విశాఖ, రాయలసీమ ప్రాంతంలో అనేకమంది స్త్రీ పురుషులు ఈ కరువు బాధతో యమయాతనలు పడ్డారు. ఈ కరువుతోపాటు అంటువ్యాధులు ప్రబలాయి. మందుల కొరతతో ప్రజలు బాధలుపడడం అందరూ ఎరిగినదే. ఎప్పుడూ గృహ నిర్వాహణ చూచుకొంటూ కుటుంబ వ్యవహారాలను సరిదిద్దే భారత స్త్రీ ఈ బాధలకు తాళలేక, ఏమి చేయలేని నిస్సహాయస్థితిలో తమ శీలాన్ని, బిడ్డలను యీ కరువురాక్షసికి బలియిచ్చిందంటే మన భారతదేశమంతా నిర్వీర్యమైపోయిందా అనిపించింది.

కాంగ్రెసు మంత్రివర్గం

ఈ పరిస్థితులలో యుద్ధం ముగిసింది. యుద్ధకాలంలో ఎక్కువగా కష్టాలనుభవించిన స్త్రీలు యుద్ధం పూర్తికాగానే "అమ్మయ్యా! ఇక భయంలేదు. మన కష్టాలన్నీ గట్టెక్కేరోజు వచ్చిందని" సంతోషించారు. యుద్ధం ఆగినా కష్టాలు ఇంకా ఆగలేదు. ఇంతలోనే ఎన్నికలు వచ్చాయి. ప్రజల కష్టాలన్నీ తీరుస్తామని వాగ్దానాలు చేస్తూ వివిధరాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. అన్నిటికంటె పెద్దసంస్థ అయిన కాంగ్రెసు తమ కష్టాలు తీరుస్తుందని గంపెడాశతో ఓట్లను గుమ్మరించి ప్రజలు గెలిపించారు.

ఇప్పటికప్పుడే కాంగ్రెస్‌మంత్రివర్గం అధికారంలోకొచ్చి ఒక సంవత్సరము కావస్తోంది. కాని స్త్రీలను నిత్యమూ యింటిలో యెదుర్కొనే బాధలలో ఏ ఒక్కటీ తీరలేదని చెప్పొచ్చు. తిండి కరువుకుతోడు ఇంకా అనేక కరువులు దాపురించినవి. ఆకలిదిచ్చు చల్లార్చుకొనుటకుగాను ఈ చాలీచాలని బియ్యం వండుకొందామని పొయ్యిదగ్గరకు వెళ్ళి పొయ్యి వెలిగించబోతే అగ్గిపెట్టెకరువు. ఏదో విధముగా అన్నము వండుకొని దానిలోకి కూరవండుకొనబోతే మంచినూనె- వేరుశనగనూనెల కరువు. వీటన్నిటినుండి ఎలాగో బయటపడుదామనుకొంటూవుంటే సరియైన తిండి సౌకర్యం లేనందున జబ్బులు ప్రవేశం. వాటినుండి బయటపడదామని డాక్టరు దగ్గర సలహా తీసుకొని షాపుకువెళితే మందుల కరువు. ఇవన్నీ చాలవా అన్నట్లుగా చివరకు అందరూ వుపయోగించే కొబ్బరినూనెకూడ దొరకకుండా పోయింది. వీటన్నిటినీ ప్రతిదినము ఎదుర్కోవలసిందిస్త్రీయే. ఎందుచేతననగా ఇంటినంతనూ చక్కబెట్టవలసింది స్త్రీ. ఇంటిల్లపాది ఆరోగ్యాన్ని కాపాడవలసింది స్త్రీ. బిడ్డల సంరక్షణ చూడవలసింది తల్లేకదా?

ఆహారసమస్య

ఆహారంగూర్చిచూచినట్లయితేకరువు తీరకపోగా ఇంకా రేషనుకోత జరిగింది. ఇదైనా అనేకసార్లు ముక్కువాసనతోను మట్టితోను వున్నటువంటివే దొరుకుట జరుగుతోంది. డబ్బున్న మధ్యతరగతి వారు అధికధరలతోదొంగమార్కెట్టులో కొనుక్కొనుట జరుగుతుంటే, ఇకలేదల స్థితి ఏలా ఉంటుందో చెప్పనలవికాదు. ఇక పని దొరకనివారి సంగతి వేరే చెప్పాలా ? వారికి ఆత్మహత్యలే శరణ్యమౌతున్నాయి. దీనికి రాయలసీమలో ఒకామె తన బిడ్డల ఆకలిబాధ చూడలేక బిడ్డల నిద్దరిని నూతిలో పడవేసితను కూడా 'నూతిలో దూకిందంటే ఏ తల్లి హృదయం పరితపించకుండా వుంటుంది? ఏ తల్లి దీనినిగురించి [illegible] ఉంటుంది?

బట్ట కరువు

స్త్రీలను ఆహారంతరువాత [illegible] ఎదుర్కొనేది బట్టసమస్య. [illegible] యం చూస్తే మరీ అధ్వాన్నం[illegible]. జానెడు గుడ్డ దొరక[illegible] బాధపడుతున్నారు. [illegible] మానం కాపాడుకోవాలనే [illegible] నేడు మానాన్ని కాపాడు[illegible] చాలినంత బట్టదొరక[illegible] ఉంది. కాంగ్రెసుమంత్రివర్గం [illegible] బట్టను ఉత్పత్తి చేయించి [illegible] గుడ్డకరువును పోగొట్టడానికి [illegible] చేయకపోగా, ఖద్దరును [illegible] మిషతో నూలుమిల్లులను [illegible] పైగా మనిషికి 6 గజాల చొ[illegible] యించారు. అయిదు గజాల[illegible] ఏవిధంగా జీవించాలో ఆ మం[illegible] తెలియాలి. ఈ అయిదు గజాల[illegible] స్త్రీజాతి సహించదు. ఈ [illegible] లనుభవించలేదు.

నూనె కరువు

ఎలాగో ఒకలాగ ఈ [illegible] లను దిగమ్రింగుతూ కాలం [illegible] తూవున్న స్త్రీ జనసామాన్యానికి [illegible] పుత్ర అన్నట్లుగా కొబ్బరినూనె [illegible] మరింత ఆందోళన కలుగజేస్తోంది. [illegible] సందర్భంలో చిన్నప్పుడుచదివిన [illegible] జ్ఞాపకమొస్తుంది.... "తలమాసిన, [illegible] మాసిన, వలువలు మాసినను.... [illegible] యింటనుండ నొల్లదు" పై పద్యం[illegible] ఆరోగ్యసూత్రాల్ని పాటించుట[illegible] అవకాశమెక్కడున్నది? ఈ [illegible] దూరం తీసికెళ్ళిందంటే [illegible] దగ్గర ఒకగ్రామంలో ఒకామె [illegible] దొరకక తన ఆడపిల్లలిద్దరికి [illegible] చేయించిందంటే ఈ స్థితి [illegible] వర్ణించాలి?

దీనంతటికీ ముఖ్య కారణం [illegible] ప్రాణాలతో చెలగాటాలా[illegible] వ్యాపారమేనని చెప్పవచ్చు. [illegible] స్థితులలో ప్రజా మంత్రివర్గం ప్రజల అవసరాలను గుర్తించి ప్రజల కరువు విలబడాలి.

కాని వర్తకులకు పర్మిట్లు ఇచ్చారు. కాంగ్రెసులోని ముఖ్యలుకూడా తమ పలుకుబడి నుపయోగించుకొని పర్మిట్లు సంపాయించారని వదంతులున్నాయి. ఈ విధంగా దొంగమార్కెట్టుదారులకు, లంచగొండులకు సాయపడుట యేనా చేయవలసిన పని? వాటిని [illegible] హించుటయేనా మంత్రివర్గ కర్తవ్యం?

చండశాసనం

ఈవిధంగా విపరీత కష్టాలవలన ప్రజలలో అసంతృప్తిజ్వాలలు పెచ్చు పెరిగిపోతున్నాయి. ఈ అశాంతిని అసంతృప్తిని పోగొట్టడానికి ప్రయత్నించడానికి బదులు, ప్రజలకు ఆహారం [illegible] జమీందారులతో, పెట్టుబడి దారులతో, దొంగవ్యాపారులతో, లంచగొండి ఉద్యోగులతో అనవరతం పోరాటంసల్పుతున్న కమ్యూనిస్టు ప్రజాసేవకులను నిరంకుశ శాసనాలద్వారా నిర్బంధాలపాలు చేస్తున్నారు.

ప్రజాస్వామికాన్ని, మన మాతృభూమిని ప్రేమించే స్త్రీ పురుషులంతా ఒక్క గొంతుతో ఈ నిరంకుశ శాసనాలను రద్దుచేసుకొని, ప్రజల నిత్యావసర వస్తువులను సరఫరా చేయవలసిందిగా తీవ్రంగా వొత్తిడి చేయాలని అందుకు ఆందోళన చేయాలని కోరుచున్నాను.

— ఘనికొండ [illegible]

అన్ని పార్టీలుకలసి ఆర్థికహక్కులు సాధించాలి

మంత్రివర్గం రైతులకు తోడ్పడేలా చూడాలి

అనుమర్లపూడి సీతారామయ్య

యుద్ధం అయిపోయింది. రైతు లకు కావలసినవస్తువులుదొరుకుతాయనుకు న్నారు. పండించే సరుకుకు సరైన ధరలు గిట్టుబాటు అవుతాయని ఆసిం చారు. కాని కేవలం వ్యతిరేకంగా జరి గింది. వానాటికి ధరలు విపరీతదశకు పోయినవి. కనీస జీవితావసర వస్తువులు కూడా మాయమైనవి. కంట్రోలు కాగి తం మీదనే వుండిపోయింది కాని అమలుజరగలేదు. కొబ్బరిమానె దారి ...

సత్యాన్ని మరుగుపర్చ జూచారు కాని ఫలించలేదు. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, పామిరెడ్డి సుబ్బారావురెడ్డి, రంగాగార్లు కూడా జమీందారుది అన్యా యమని, బిల్లులు రైతులను కోర్టుల కెక్కించినవనే విషయాన్ని వెలిబు చ్చారు. ఈ మాదిరిగానే నూజివీడు తాలూకా బొమ్ములూరు, వెంకటాపురం, మెట్లపల్లి అడవులు, మునగాల, తిరువూరు తాలూకా జమీందారులు, చెర్వుకొమ్ము పాలెం, పెదవరం గ్రామాలలో ముఖ్యం ...

యూనాటి దశ

కలిపి ఆందోళనచేయాలి

... కాంగ్రెసు కాంగ్రెసు సంఘాలు రైతుల ఆర్థికకోర్కెలలో కలిపి పనిచేయవలసిన అవసరాన్ని కలగచేయండి. లేకపోతే "నేతి బీరకాయల" లాంటి శాసనాలు తయారవుతున్నాయి.

... నగరంలో 2, 3 సంవత్సరాలు వాయిదా వేశారు; అంటే చావుకబురు చల్లగా చెబుతున్నారు. ఈనాందారులను విడిచి పెట్టారు. రైతాంగంలో స్పష్టమైన అభి ...

... పైన జమీందారులకెట్టి హక్కు ఉండ రాదు.

ఈ విషయాలమీద రైతాంగమంతా కదలాలి. డెల్టాలో ముఖ్యవంతఅయిన ...

ఈనాం గ్రామాలు

రైతుకుచేసిన మేలు?

రివైజుడు స్కేల్సు ప్రకటనలోని ఆంతర్యం

ఉపాధ్యాయులను విభజించి వేరుచేయడానికి పన్నాగం

సమాజానికి కావలసిన విజ్ఞాన వికాసా లను సమకూర్చి కావి భారత పౌరులను తయారుచేయగల అవకాశం ఈనాడు ఉపా ...

అద్వయిజర్లప్రభుత్వ హయాంలో 418 జి. ఓ. అమలుజరుపబడింది. ఈ జి. ఓ. ప్రకారం ఉపాధ్యాయులు జిల్లా, రాష్ట్ర సంఘాలు పెటుకోరాదని నిషేధం వుంది. ...

... వెప్పుకతెక్కలేని షరతులు పెట్టి బహుకొద్ది మందికి మాత్రమే యిచ్చేమార్గము కల్పి పెట్టారు.

ఉపాధ్యాయుల ఆందోళనను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిని పెట్టింది

యుద్ధానంతరపు ధరలు

(ఒక ఉపాధ్యాయుడు)

జీతాలు పెంచమని ఆందోళన

రివైజుడు స్కేల్సు ప్రకటన వట్టి బూటకం

ఎయిడెడ్ టీచర్ల గతి

లోకలుబోర్డు టీచర్లు

వలసదేశాలను శాశ్వత దాస్యంలో ఉంచడానికి సామ్రాజ్యవాదుల కుట్రలు

సోవియట్ వ్యతిరేక యుద్ధానికి వీటిని వేదికలు చేయ ప్రయత్నాలు

సామ్రాజ్య దేశాల కమ్యూనిస్టు మహాసభలో ముఖ్య తీర్మానం

బ్రిటిష్ సామ్రాజ్య దేశాల్లోని ఇంచుమించు అన్నిదేశాల కమ్యూనిస్టుపార్టీ పక్షాల తర ఫున 250 మంది ప్రతినిధులు ఫిబ్రవరి 26 మండి లండన్‌లో సమావేశంజరిపారు. ఈ మహాసభ ఈనెల 3 వ తేదీని (సోమ వారం) ముగిసింది. చివరిరోజున ప్రధాన తీర్మానాన్ని ప్రకటించారు. దానిసారాంశం ఈ దిగువనిస్తున్నాం.

... కొంచెం తోడ్పడగలదు" అని ఈ తీర్మానం స్పష్టం చేసింది.

ప్రపంచాధిపత్యంకోసం అమెరికా ప్రాకులాట

"ఈనాడు ప్రపంచంలో ప్రధానమైన సామ్రాజ్యవాదదేశం అమెరికా. తనకున్న ఆర్థిక, మిలిటరీ శక్తినంతటినీ ఉపయోగించి ప్రపంచపెత్తనం సంపాదించడానికి అమెరికా ఎగబడుతూంది. ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యదేశాలను కబళించజూస్తూంది.

"బ్రిటిష్ సామ్రాజ్యవాదం మొన్నటి యుద్ధంతో బాగా బలహీనమయిపోయింది. అమెరికా సామ్రాజ్యవాదానికి తోకగా తయారయింది" అని ఈ తీర్మానం ఖండించింది.

పాలస్తీనాను అణగద్రొక్కి ఉంచే ప్రయత్నాలను, ఈజిప్టులో మిలిటరీ పెత్తనం సాగించడానికిచేసేకుట్రలన్నూ, ఇరాక్, ట్రాన్సు జోర్డానుల్లో కీలుబొమ్మ ప్రభుత్వాలను నెలకొల్పడాన్నీ, ఈ తీర్మానం ఖండించింది. ఇండోనీషియా, ఇండోచైనాల్లో స్వాతంత్ర్య పోరాటాలను అణచడానికి బ్రిటిష్ వాళ్ళు చేస్తున్న మిలిటరీ సహాయాన్ని తీవ్రంగా ఖండించింది.

లేబరు ప్రభుత్వ విధానం ఎన్నికల ప్రణాళికకు భంగం

తీర్మానంలో ఇంకా ఇలా ఉంది:

"బ్రిటిష్ లేబరు ప్రభుత్వం వెనుకటి సామ్రాజ్యవాదుల విధానాన్నే కొనసాగిస్తూ ఉంది. డొమీనియన్ ప్రభుత్వాల తోడ్పాటుతో ఈ ప్రభుత్వం అన్నిచోట్లా యుద్ధపిపాసులను ప్రోత్సహిస్తూ ఉంది. లేబరుపార్టీ ఎన్నికల ప్రణాళికకు ఈవిధానం పూర్తిగాభంగకరం"

ప్రజాపోరాటాలను అణచుటకు ఇండియాలో కుట్రలు

ఇండియాపై తీర్మానం

ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు కామ్రేడ్ అధికారి శనివారంనాడు ఇండియా స్వాతంత్ర్యాన్ని గురించి ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలా మాట్లాడారు:

"మొన్న అట్లీ ప్రకటించినది ఇండియా స్వాతంత్ర్య ప్రణాళిక కాదు. మిలిటరీ బలాన్ని ఆధారంగా తీసుకొని బ్రిటిష్ పెత్తనాన్ని కొనసాగించే ప్లానే అది.

"బ్రిటిష్ అధికారులు ఇండియాలో కొత్త సైనికోద్యోగులను తయారు చేస్తున్నారు. కొత్త యుద్ధ సామగ్రిని సేకరిస్తున్నారు. వచ్చే మే, ఆగష్టు మాసాల్లో ఇండియాలో తీవ్ర ఆందోళన ప్రారంభమవుతుందని అను కొంటున్నారు. దానిని అణచడంకోసం తగిన మిలిటరీ కేంద్రాలను నిర్మిస్తున్నారు.

"ఇండియాలో పొంగుకొస్తున్న ప్రజా విప్లవాన్ని అణచడంకోసం బ్రిటిష్‌సేనలు హైదరాబాదు సంస్థానంలో పెద్ద పెద్ద విన్యాసాలు సాగిస్తున్నాయి.

"ఇండియాలోని ఇతర ప్రదేశాల్లో సైనిక తిరుగుబాట్లు ప్రారంభమయితే అణచడం కోసం సంస్థానాల్లో మిలిటరీ కేంద్రాలను నిర్మిస్తున్నారు"

"1948 లో ఇండియానుండి తొలగిపోతా మని బ్రిటిష్‌వారంటున్నారు. అదే నిజమైతే, ఇండియాలోని తమ విమానబలాన్ని 1950 వరకుతొలగించంఅనిఅనడంలో అర్థమేమిటి?

"బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మిలిటరీ బలంతో తమ పెత్తనాన్ని కొనసాగించడం కోసం వేసిన ప్లానే ఇది అని రుజువు చేయ డానికి ఈ పై సన్నాహాలే చాలు.

భారత స్వాతంత్ర్యోద్యమం అజేయము

"కాని, భారతప్రజల స్వాతంత్ర్యోద్యమం చాల పరిపక్వదశకు వచ్చింది. మిలిటరీ బలంతో దానిని అణచడం ఇక బ్రిటిష్‌వారి తరంకాదు.

"తమ పెత్తనం కొనసాగగల రాజకీయ పరిస్థితులనుకూడా కల్పించడానికి బ్రిటిషు ప్రభుత్వం ప్రయత్నిస్తూంది. అవసరమైతే రాష్ట్రప్రభుత్వాలకు అధికారం అప్పగిస్తా మన్నారు. ఈ రూపంగా పాకిస్తాన్ మూల సూత్రాన్ని అంగీకరిస్తున్నట్లు ముస్లింలీగుకు ఒక ఎరవేశారు. ముస్లింలీగును తమవైపు త్రిప్పుకుంటే కాంగ్రెస్ పెద్ద పెద్ద కోరికలు కోరకుండాచేయవచ్చునని బ్రిటిష్ సామ్రాజ్య వాదుల అంచనా.

"మరొకవైపు భారతీయ పెట్టుబడి దారులను తమ చేతిక్రింద ఉంచుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రధాన పరిశ్రమల్లో బ్రిటిష్ పెట్టుబడిని తొలగించడం గురించి అట్లీ ప్రకటనలో ఒక్క మాటయినా లేదు. పైగా, విప్లవం వస్తే పెట్టుబడిదారుల కందరకూ ముప్పువచ్చుననే భీతావహాన్ని భారతీయ పెట్టుబడిదార్లలో వ్యాపింపజేస్తున్నారు. తమహక్కులను కాపాడగల సైన్యం తప్పకుండా ఉండాలనే అభిప్రాయాన్ని వారిలో కలిగిస్తున్నారు.

"ఇక సంస్థానాధిపతుల సంగతి వేరే చెప్పనక్కరలేదు. కాంగ్రెసు నాయకవర్గంలో ప్రజావిప్లవాలు అవసరం లేకుండానే స్వరాజ్యం సాధించవచ్చుననే భ్రమను కలిగించింది అట్లీ ప్రకటన.

"ఈ విధంగా వివిధవర్గాలను తమవంలో వేసుకొంటూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతరాజ్యాంగం గురించిన అంతిమనిర్ణయాధికారం తమచేతిలోనే ఉంచుకున్నారు" అని అధికారి వివరించాడు.

ఐక్య స్వాతంత్ర్య పోరాటంకోసం కాంగ్రెసు లీగులను, రాజీధోరణిని వ్యతిరేకించే ఇతరవర్గాలను యేకం చేయడానికి కృషిచేయడమే కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కర్తవ్య మన్నాడు.

భారత కమ్యూనిస్టులపై నిర్బంధవిధాన ఖండన

పై ప్రధాన తీర్మానానికిపూర్వం బ్రిటిష్ పార్లమెంటరీ కమ్యూనిస్టు సభ్యుడయిన కామ్రేడ్ పిల్‌పిరాటిన్, ఇండియాలో దేశమంతటా కమ్యూనిస్టు కార్యాలయాలపై జరిగిన దాడులను, కార్మిక-రైతు-కమ్యూనిస్టు ఉద్యమాలపై ప్రారంభమైన నిర్బంధవిధానాన్ని, అరెస్టులనూ ఖండిస్తూ ఒక తీర్మానం పెట్టాడు. 'పీపుల్స్ ఏజ్' పత్రికపై కేసును ఉపసంహరించుకొనేలా చేయవలసిందని ఈ తీర్మానం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరింది.

తీర్మానంపై మాట్లాడుతూ పిల్‌పిరాటిన్, బ్రిటిషు ప్రభుత్వం వలసదేశాల చుట్టూ ఒక ఇనుప తెరను దించిందన్నాడు. అక్కడ జరుగుతూన్న ఘటనలను బ్రిటిషు ప్రజలకు తెలియనీయకుండా చేస్తున్నదని ఖండించాడు. "బ్రిటిషు ప్రభుత్వం సాగిస్తున్న ఘాతుక చర్యలన్నిటికీ బాధ్యత మన ఇతరులమీద రుద్దుతూంది" అని తీవ్రంగా విమర్శించాడు.

నెహ్రూ సమర్థత : బలహీనత

కామ్రేడ్ అధికారి, ఈ తీర్మానంపై మాట్లాడుతూ తాత్కాలిక కేంద్రప్రభుత్వాన్ని గురించి ప్రసంగించాడు. "భారత జాతీయోద్యమంలో నెహ్రూ సందేహం లేని ప్రముఖనాయకుడు. వారివిదేశాంగవిధానము, మిత్రరాజ్యసమితి విషయంలో వారవలం ...

అరబ్బు స్వాతంత్ర్యవాంఛపట్లసహకారం

ఐక్య ప్రజాతంత్ర పాలస్తీనాకొరకు కృషిచేయాలి

మద్రాసు మంత్రివర్గ సంక్షోభం

జాతిద్వేషాలు రెచ్చగొడుతున్నారు ప్రజావసరాలపై ఎవరికీ దృష్టి లేదు

(మా రాజకీయ విలేఖరి)

మద్రాసు, మార్చి 4

కాంగ్రెసు శాసన సభ్యులలో అధిక సంఖ్యాకులు విశ్వాసరాహిత్య తీర్మానం ప్యాసుచేసినా ఏదోఒక సాకుతో దానికి ... వేసి ప్రకాశంగారు ప్రధాని పదవికి అంటి పెట్టుకుని ఉండటంవల్ల పరిస్థితులు విష మించాయి.

(8) కాంగ్రెసు నాయకుల ... వద్దకు రాజీదూతలను పంపడం ... యున్నం. కొండా వెంకటప్పయ్య ... గార్లు ఇప్పటికే ఢిల్లీచేరారు. ... గారి ప్రత్యర్థులుకూడా ఢిల్లీ ప్రయాణ మవు తున్నారు.

ఆత్మాహంకారం రగులుతో...

ప్రకాశంగారి ప్రయత్నాలు

కాళేశ్వరరావుగారి ధోరణి

సామ్రాజ్యవాదానికి ప్రకాశంగారి ముడుపు



పండితులకు అన్యాయం

(10 వ పేజీ తరువాయి)

పెన్సుతో రు. 30 - 45 లు ముట్టునవియూ, హైయర్ ఎలిమెంటరీ గ్రేడువారు సెకండరీ గ్రేడు పరీక్షకుపోవుటకు అవకాశమున్న దనియూ. సెకండరీగ్రేడు టీచర్లు జూనియర్ ఇన్‌స్పెక్టర్లుగా తీసుకొనుటకు అవకాశం కల్పించితిమనియు చూపు ఆశలు ఈ ప్రకటనలో వున్నాయి.

కాని ఈ ఆశలపై ఆధారపడడం కేవలం గాలిలో మేడలు కట్టడమేననిపిస్తుంది. యెందు చేతనంటే హైయర్ గ్రేడు టీచర్సు ఎలిజిబిలిటీ సంపాదించి సెకండరీ గ్రేడు పరీక్ష కావాలి తరువాత జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగా తీసుకోబడుతారట! అయితే రాష్ట్రం మొత్తంమీద ప్రభుత్వం ఎంతమంది సెకండరీగ్రేడు టీచర్లను ప్రతి సంవత్సరం జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లుగా తీసుకుంటుంది? ఇది కేవలం ఉపాధ్యాయులను వుసిగొల్పి మభ్యపెట్టడానికి ప్రభుత్వం వేసిన యెత్తు.

ప్రభుత్వం ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు - లోకల్‌బోర్డ్సు ఉపాధ్యాయులకు మధ్య, హైయర్‌గ్రేడ్ - సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల మధ్య లేనిపోని తారతమ్యాలు సృష్టించి వారిలో చీలికలు కలుగజేయడమే ఫిబ్రవరి 18 ప్రభుత్వ ప్రకటనయొక్క ఉద్దేశ్యమని తేలిపోతూంది.

పండితులకు మేలు జరిగిందా?

18 వ తేదీ ప్రకటనలో పండితులకేదో మహోపకారం జరిగినట్లుగా వుదహరించబడింది. "రు 70-5-150 ల వరకు మొదటి గ్రేడు పండిత వుపాధ్యాయులకు పెంచినామని" వుంది. ఈ మొదటిగ్రేడు పండితులెందరున్నారు? అనే విషయం తెలుసుకోవడం అవసరం. రాష్ట్రం మొత్తంమీద 1200 మంది పండితులు ఉన్నారు. వీరిలో ఒక్క 50 మంది మాత్రమే ఈ మొదటిగ్రేడు క్రిందకు వస్తారు. అంటే మిగిలిన 1150. మంది పండితులకు ఈ గ్రేడు వర్తించదన్న మాట

ఇక రెండోగ్రేడు పండితులకు ప్రభుత్వం వారు చేసిన మేలు ఏమిటి? 45-3-60, 2-90 వరకు ఇవ్వబడుతుందని ప్రకటించారు. అదికూడా సెకండరీస్కూళ్ళ పండితులకు, మున్షీలకు వర్తించదట.

1935 లోకల్‌బోర్డు మునిసిపాలిటీలలో పండితులకు 45.75 గ్రేడులు మాత్రమే ఇవ్వబడినవి. దీనినిబట్టి పండితులకు సహాయము చేసినామని ప్రభుత్వం తలిస్తే అది కేవలం ఆత్మసంతృప్తికొరకనే అనుకోవాలి.

పండితులకు జరిగిన మరో అన్యాయం

కాంగ్రెసువాదులు యితర దేశభక్తులు పాశ్చాత్యభాషకు ప్రాధాన్యత తగ్గించి ఆ స్థానంలో దేశీయభాషలను అభివృద్ధి చేయాలని పదేపదే చెపుతున్నారు. ఇప్పటికి 80 సంవత్సరములనుండి పాఠశాలలలోను కళాశాలలలోను పండితులు సంస్కృతాంధ్రాది దేశభాషలను బోధిస్తున్నారు.

కాని ప్రస్తుతం కాంగ్రెసు ప్రభుత్వం యస్. యస్. యల్. సి. డిగ్రీవున్న పండితుల కొద్దిమందిని మాత్రం మొదటిగ్రేడులో చేర్చి డిగ్రీలేదనే నెపంతో మిగతా, 1150 మందికి అన్యాయం చేయడం విరజించినక్షపాతము చూపడమన్నమాట.

వెంటనే పేకమిష తీర్పు ప్రకటించాలి

ఖేద్గికం ఉపన్యాసం

ఝాన్సీ, మా...

జి. ఐ. పి. రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ వార్షికసభలో అధ్యక్షుడు అర్. ... కర్ (కాంగ్రెసు) ఈ విధంగా చెప్పారు.

"రైల్వేకార్మికుల కోరికలను ... రిప్తూ తీతాల కమీషన్‌యొక్క ... త్వరలో ప్రకటించకపోతే భారత... మొత్తంమీద రైల్వేసమ్మె తప్పదు. ... కుల హామీలు, వాగ్దానాలు రియ్యటిమాట... తృప్తిపడేరోజులు పోయినాయి.తమజీవి... మలవంతంచేసే కార్యక్రమన వారికి..."

అలిలభారత రైల్వే పెడరేషన్ ఎన్. ... అర్. యూనియను తమ సంస్థనుండి ... గించుటకు అందిస్తూ సభలో తీర్మానించారు.

ఆఫీసరు దుర్నయం కార్మికుల సమ్మె

కలకత్తా, మార్చి ...

సియాల్దా స్టేషన్‌లో ఒక ఆఫీసరు కార్మికులపై చేసిన దౌర్జన్యాలకు అసమ్మతి తెలుపుతూ కార్మికులు నేడు సమ్మె ప్రారంభించారు. వారు చేసిన ప్రదర్శనాలవలన బళ్ళ రాకపోకలు 50 నిమిషాలు నిలిచిపోయినాయి. తర్వాత రైల్వేఅధికారుల హామీమీద కార్మికులు తిరిగి పనులకు వెళ్ళారు.

కలకత్తాలో వేలకొలది కార్మికుల సమ్మెలు

కలకత్తా, మార్చి ...

కలకత్తా పోర్టుట్రస్టు కార్మికులు 20 వేలమంది సమ్మెప్రారంభించి నెలదినాలయింది. అధికజీతాలు కావాలనీ, బోనసు లివ్వాలనీ, కార్మికులను పనులనుండి తొలగించడం విరమించాలనీ, సెలవులు ఎక్కువ చేయాలనీ, పెన్షన్ యివ్వాలనీ, ఇంటి అదెత్యం ఇవ్వాలనీ వారు కోరుతున్నారు. ఈ విషయంలో కలుగజేసుకొని కార్మికులకు న్యాయం కల్పించమని కేంద్రప్రభుత్వాన్ని అడిగేటందుకై రేపు కార్మిక ప్రతినిధులు ఢిల్లీ వెళుతున్నారు.

ఇప్పటికి 6 వారాలనుండి ట్రాంవే కార్మికులు 8 వేలమంది సమ్మెచేస్తున్నారు.

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ కుటిలనీతి

కామన్సుసభలో భారతసమస్య చర్చ

(1 వ పేజీ తరువాయి)

భావాలనే ఇన్నాళ్ళనుండి ఆయన వునరుద్ఘాటిస్తున్నారు.

"చర్చిల్‌కు భారతదేశ వ్యవహారాలపైనే విశ్వాసంలేదు. ఏదో విధిలేక కాలగతిని మనుధర్మాలను మార్చలేకున్నారు. కాని వెనుకటి బ్రిటిష్ ధర్మంలన్నీ తప్పనే ఆయన భావన. పోనీ బ్రిటిష్‌రాజ్యాన్ని పూర్వంలాగే నిల్పుకుంటామనీ చెప్పరు.

పాతరోజులు పోయాయి

"ఆ రోజులు గతించాయి. వయోజన వోటింగు హక్కుపై భారత ప్రతినిధులు ఎన్నుకోబడలేరని చర్చిల్ అంటున్నారు. కాని అప్పుడు వయోజన వోటింగు హక్కు లేదు.

"వైస్రాయిని ఘోర్నమంటే ఎందుకో చెప్పాలని చర్చిల్ అంటున్నాడు. ఎంతవరకో విశేషాయలుతారు లేమారారు. అవన్నీ ఎన్నడూ కారణాలుచెప్పే అలవాటులేదు.

"సివిల్‌ఉద్యోగులను ఎక్కువచేసి పాలనయంత్రాన్ని దృఢతరంచేయలేదని ప్రతిపక్షంవాదన. అలాంటిది సాధ్యంకాదని, చాలవరకు తాత్కాలిక ప్రభుత్వమే అన్ని కాలాలను పాలిస్తున్నదని తెలిసి మేమూనిని చేయలేదు.

"మనం భారతీయుల ద్వారానే పాలించాలి. ఐ.సి. సెక్షన్‌తో రాజ్యం చేయడం సాధ్యంకాదు! భారత రాజకీయ పక్షాలకు విరుద్ధంగా.నడిపిస్తే ఏమీ ప్రయోజనంలేదు.

"భారత ప్రజలకు ఈ విషయాల్లో అపనమ్మకం లేకపోవడం విశేషం. కాని ప్రజలందరిలో జాతీయ భావం ప్రజ్వరిల్లుతున్నది. ఏమైనా మనం విద్యావంతులైన వర్గం ద్వారా నే పాలనను నిర్వహించాలిగదా.

ఇన్నాళ్ళూ ఉన్న సమస్యలను ఈరోజూ తీర్చలేము

"కోర్టి విచారణ సరియైనదని.మాకు నలహా ... వ్యవహారిక... వాస్తవమే. కాని భారతదేశపు కేంద్రంలో అధికార దివ్య సంపత్తి రాజకీయపక్షాలు ప్రతిపక్షంలో వుండి అవిశ్వాసంగా ప్రవర్తించాయి. అందుకనే వారికి బాధ్యత లేదు.

"మూలింద్ర బ్రిటిష్ పాలన తర్వాతకూడ విద్యార్థులస్థితి అలాగే ఉంది. మనమేమీ చేయలేకపోయాం. అందుకు కారణం హిందూ ముస్లిం వివాదం. ఆ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం కల్పించుకోలేదు. విదేశీయులు ఈ సమస్యలను తీర్చలేరు. పక్షపాతాలు, ..., విరోధాలు భారత ... మన సహిపాలక ... అలాగేఉన్నాయి.

"ఇన్నాళ్ళూ విషమ ఇలాగేఉంటే, ఇప్పుడు వీటిని పరిష్కరించలేకపోయినా, మనం వెళ్ళిపో

గూడదంటున్నారు. అదే విజయం అయితే ఎప్పుడో వీటిని బ్రిటిష్ ప్రభుత్వం పరిష్కరించి ఉండవలసింది.

నిప్పులు క్రక్కుతున్న భారతదేశం

"సివిల్ సర్వీస్ ఉద్యోగులకు నష్టం కాకుండా మేము చూస్తాము. కాని ఈఉద్యోగుల వంగతిని కన్సర్వేటివ్‌లు కేవలం కాలహరణకే తీసుకువస్తున్నారు. అన్ని పార్టీలు ఏకమై, రాజ్యాంగశాసనాన్ని పూర్తిగా నిర్మించి దానిని అందరూ అంగీకరించేవరకు అగమంటున్నారు.

"భారతదేశ విషయం ప్రమాదకరమని మాకు హెచ్చరిక వచ్చింది. ఆలస్యం చేయడం చాల ప్రమాదకరం. మేము పదవీస్వీకారం చేసినప్పుడు భారతదేశం శాంతంగా లేదు. ఆ దేశం మంటలు విరజిమ్ముతున్న అగ్నిపర్వతంలాఉంది.దీనినిచల్లబరచేందుకుబ్రిటిష్ రాయబారవర్గం చాలవరకు పనిచేసింది.

"కర్జన్ తర్వాత 30 ఏళ్ళలోను భారతీయుల్లో విశాల తిస్పృహలు వ్యాపించాయి. రాజకీయ సంస్కరణలు, పాలన వ్యవహారాలకు అనుగుణంగా ముందుకు సాగలేదు.

"ఇప్పుడు భారతీయులకు బాధ్యత అప్పగించవలసిన సమయంవచ్చింది. మనం పాయ వడవద్దు (అంటే పెనకటిపెత్తనం వహించవద్దనసేగదా-సం) కాని బాధ్యతను మనంవహించలేము. ఈరోజు ఇక్కడ చర్చ జరుగుతుండగా అక్కడ మతకలహాలు జరుగుతున్నవి. ఇలాంటప్పుడు ఈ సభలో విభేదాలు లేకుండా భారతదేశానికి ఏకంకమ్మని, వారిబాధ్యతను వారిని వహించమని సందేశం పంపవలసిఉంది. కొత్త వైస్రాయి తన కార్యక్రమమునిర్వర్తించుగాక అని మనం ఆశీర్వదించి పంపాలి"

తర్వాత వోటింగులో కన్సర్వేటివ్‌ల సవరణ 337-185 వోట్లతో ఓడిపోయి, ప్రభుత్వ తీర్మానం నెగ్గింది.

కన్సర్వేటివ్‌లకు ఎక్కువవోట్లు

ఈసారిచర్చలో, సామాన్యంగా కన్సర్వేటివ్‌లకువచ్చేవంతకన్నా ఎక్కువవోట్లువచ్చాయి. ప్రభుత్వానికికూడ ముందటికన్నా 60 వోట్లు ఎక్కువ వచ్చాయి. బలప్రదర్శనానికి రెండు పార్టీలూ పూర్తిగా సన్నద్ధమయ్యాయి. ఇంతకుముందెప్పుడో భారతసమస్య చర్చలో ఇంతమంది సభ్యులు వోటింగుకు హాజరయ్యేవారుకాదు. లిబరల్‌పార్టీ ప్రభుత్వంతోనే వోటు చేసింది.

విప్లవ విఘాతానికి ఈ యెత్తులు

ఈసారి చర్చలో ప్రభుత్వ సభ్యులు అతి స్పష్టంగా ఒక విషయం అంగీకరించారు. భారతదేశంలో విప్లవ పరిస్థితులు తీవ్రమయ్యాయి. భారత ప్రజానీకం పొగలు చిమ్ముతున్న అగ్నిపర్వత శిఖరంలా ఉంది. ఒక్కమాటు ప్రజానీకం జవకొట్టి లేచిందా, ఇక బ్రిటిషు పెట్టుబడి, పెత్తనం మొదలంటతుడుచుకొని పొయ్యేదాకా ఆగదు. అందుకోసమని ఏదోవిధంగా రాజీ చేసుకొనేట్టయితే అధికారం అప్పగిస్తామని చెప్పినట్టయితే ఈ విప్లవస్థితిని ఆపగల్గుతాం. కాని మొండిగా కూచుంటే నామరూపాలులేకుండా నశించవలసి వస్తుంది. ఇదీ ప్రభుత్వ వాదం.

కాబట్టి అధికారం ఇస్తున్నామని బ్రిటిష్ ప్రజానీకంలో భారత పార్లీను వదవేసే వరకు జాగ్రత్తగావుండాలి. చీలించిపాలించే విధానాన్నిమాత్రం దాకచక్యంగా ప్రయోగించాలి. అందుకనే అట్లీ ప్రకటనలో అస్పష్టంగా కేంద్రానికో, లేక రాష్ట్రాలకో. లేక మరొక విధంగా న్యాయమనుకున్న పద్ధతిలోగా అధికారం అప్పగిస్తామన్నారు.

ఇలా ఎత్తుగడ తలలుమార్చడం అశ్యవసరమని, ఈ పద్ధతిలోనే భారతదేశ ఆర్థిక పారిశ్రామిక వ్యవస్థపై బ్రిటిష్ పెట్టుబడి ఉచ్చులాడును బిగించ వీలున్నదని మాత్రమే అనేక అదర్శాలు, ఆశయాలు, రాజనీతులు, నిండివున్న మాటలతో బ్రిటిష్ లేబరు ప్రభుత్వం తన అంతర్యాన్ని ప్రకటించింది.

భారత రాజకీయ పక్షాలను ఐక్యమై తమ క్రిందికి రమ్మనేవారు కోరుతున్నది. అందుకనే కాంగ్రెసును, లీగునుకూడా ఆశలు కొల్పుతున్నారు కాని అసలు అధికారం వదలడానికి మాత్రం వారు సిద్ధంగా లేరు. "బ్రిటిష్ ప్రజానీకము అంగీకరించండి. లేదా భారతదేశం ముక్కలుచేస్తాం" ఇదే లేబరు ప్రభుత్వం వినిపించిన సందేశం.

అల్యూమినియం పాత్రలు

ప్రభుత్వ హెచ్చరిక

మద్రాసు, మార్చి 6

విమానాల నిర్మాణంలో ఉపయోగించిన అల్యూమినియంతో తయారు చేసిన పాత్రలతో వంటకాలు తయారుచేయడం ప్రమాదకరమని మద్రాసు ప్రభుత్వం ప్రజలను హెచ్చరిస్తూ ఒక ప్రకటన చేసింది.

విమానాల నిర్మాణానికై ఉపయోగించిన అల్యూమినియంలో శరీరారోగ్యానికి భంగకరమైన కొన్ని వస్తువులున్నాయిగనక దీనితో తయారుచేసిన పాత్రలను వంటలకుపయోగించకూడదని ప్రకటించారు.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి

కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకుకూడా మేలు జరుగుతుందని ఉపాధ్యాయులు ఆశించారు. కాని కొత్తగా ప్రకటించబడిన రివైజుడు స్కేల్సు ప్రకటనతో ఆ యాశలన్నీ యెగిరిపోయాయి.

ప్రభుత్వం ఉపాధ్యాయుల కనీస వేతనం రు 50 లకు పెంచ నిరాకరించింది. అందుచేత ఉపాధ్యాయు లనేకులు ఇతర ట్యూషనవగైరా చెప్పుకోవలసిన అవసరం యేర్పడింది. పాఠశాలలోని బాలబాలికల విద్యయెడ నిర్లక్ష్యం చూపబడుతూంది. అంటే మన విద్యావిధానం ఆరంభంలోనే పూర్తిగా దెబ్బ తింటుంది.

బాలబాలికల తల్లిదండ్రులు ప్రస్తుత రివైజుడు స్కేల్సువల్ల కలిగిన, కలుగనున్న ప్రమాదాన్ని తెలుసుకోవాలి. పాఠశాలలోని విద్యార్థులకు సరైన విద్య నేర్పబడాలంటే ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలని వారూ ఆందోళన చేయాలి. ఉపాధ్యాయుల యొక్క న్యాయమగు కోర్కెలనుబలపరుస్తూ వారి పోరాటాలకు అండగా నిలబడాలి.

Edited, Printed & Published by Katragadda Rajagopalrao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE